ప్రజాశక్తి

బుధవారం 7 ఫిబ్రవరి 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

భట్టిప్రోలులో బౌద్ధ స్తూపాన్ని సందర్శిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

చారిత్రాత్మక కట్టడాలను

పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిదీ..

8లో

సర్దుకుపోవడమే.!

- ఒంగోలుకే పరిమితమా..?
- బాలినేని రాజకీయ ఆలోచన ఇదే..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

సర్దుకుపోవడం తప్ప మరో మార్గం కూడా ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి కనిపించడం లేదు. బటన్ నొక్కితే ఓట్లేస్తారు.. ఎవరి పాత్ర అవసరం లేదన్న వైఖరిలో ఉన్న సిఎం జగన్‌కు భవిష్యత్ ఎలా ఉంటుందో చూపించాలన్న ధోరణి చాలామంది నేతల్లో ఉంది. అదే భావన బాలినేనిలోనూ అంతర్లీనంగా ఉంది. బాలినేని పాత్రను రానురానూ పూర్తిగా తగ్గించేసిన అధిష్టానం ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా పట్టించుకునే పరిస్థితిలో మాత్రం కనిపించడం లేదు. ఆఖరు నిమిషం వరకూ కలుపుకునిపోయే యత్నమే చేస్తున్నారు. ఆయన పార్టీలో ఉంటారా? లేదా? అనే దాని కన్నా ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా సీరియస్‌గా పరిగణించే పరిస్థితిలో వైసిపి అధిష్టానం కనిపించడం లేదు.

అధిష్టానం నిర్ణయాలను విభేదిస్తూ వచ్చిన బాలినేని చివరికి పార్టీలో ఉంటే సర్దుకుపోదామనే భావనలో ఉన్నారు. ఒంగోలు నియోజకవర్గానికే పరిమితం కావాలనే ఆలోచనలోనూ ఉన్నారు. జిల్లాలో ఇతర నియోజకవర్గాల్లో ఎంత మేరకు సహకరించాలి? బయట తన పాత్ర ఎలా ఉండాలనే దానిపై ఉత్సాహంగా లేరు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో పార్టీ గెలుపు కోసం గట్టిగా పనిచేయాలనే పట్టుదల కూడా ఆయన మాటల్లో కనిపించడం లేదు. బాలినేని పాత్ర లేకుండా బయట అభ్యర్థుల గెలుపు సాధ్యమా? అంటే పార్టీలో ఆయన అనుచరుల మధ్య చర్చ వేరేలా ఉంది. బాలినేని పాత్ర లేకుండా అనేక నియోజకవర్గాల్లో గెలుపు కష్టమంటున్నారు. ఎక్కడెక్కడనే దాని కంటే ఆయన్ను పక్కనబెడితే పార్టీకే నష్టమంటున్నారు. ఇక బాలినేని కూడా ఎవరికీ పట్టనప్పుడు తనకెందుకు? అనే నిరాశ, నిస్పృహలోకి వెళ్లిపోయారు. ఇందుకు ఇటీవల అధిష్టానానికి, బాలినేనికి మధ్య అనేక అంశాల్లో చోటుచేసుకున్న వ్యవహారాలే కారణం. బాలినేని డిమాండ్లు ఏ ఒక్కటీ అధిష్టానం ఖాతరు చేయలేదు. దీంతో ఆయన జిల్లాకు దూరంగానే ఉంటున్నారు. హైదరాబాద్‌లోనే గడుపుతున్నారు. ఎంపీ టిక్కెట్టు మాగుంటకు ఇవ్వాలని పట్టుబట్టడంతో పాటు తాను సూచించిన వారికి అసెంబ్లీ సీట్లు ఇవ్వాలని బాలినేని తొలినుంచీ కోరుతున్నారు. ఒకరిద్దరికి అసెంబ్లీ సీట్లు వచ్చాయి. మిగతా వారికి రాలేదు. ఎంపీ మాగుంటదే బాలినేనికి పెద్ద సవాలుగా మారింది. ఆయనకు ఇప్పటికీ లేదని తేల్చారు. ఆయన విషయంలోనే బాలినేని ఇప్పటికీ పోరాటం చేస్తున్నారు. ఇదే క్రమంలో పార్టీ కోఆర్డినేటర్ నియామకం తెరపైకి వచ్చింది. చెవిరెడ్డిని పెడతామన్నారు. అందుకు బాలినేని అభ్యంతరం చెప్పారు. తర్జనభర్జన పడ్డాక చెవిరెడ్డినే ప్రకటించారు. దీన్ని విభేదించిన బాలినేని తర్వాత సర్దుకున్నారు. ఇదే క్రమంలో ఎంపీ టిక్కెట్ కూడా చెవిరెడ్డికేనని తేల్చారు. దీనిపైనా గుర్రుగా ఉన్న బాలినేని భవిష్యత్‌పైనే గందరగోళంలో పడ్డారు. అయితే ఎంపీ విషయం ఇంకా కొలిక్కిరాలేదు. చెవిరెడ్డి కూడా బాలినేనితో ఇప్పటికే పలుసార్లు భేటీ అయ్యారు. ఇప్పుడు బాలినేని పాత్రలో చెవిరెడ్డి చేరిపోయారు. మంగళవారం నాడు విజయవాడలోని ఓ హోటల్‌లోనూ జిల్లా నేతలతో భేటీ అయ్యారు. ఇందులో బాలినేని ఒక నియోజకవర్గ నేతగానే మిగిలారా? అనే చర్చ కూడా ఉంది. ప్రస్తుతం చోటుచేసుకుంటున్న పరిస్థితులను చూస్తే ▶ 2లో

బాపట్ల డిఆర్‌ఒగా సత్తిబాబు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా రెవెన్యూ అధికారి పివి.వెంకటరమణ బదిలీ అయ్యారు. నూతన డిఆర్‌ఒగా ప్రస్తుతం కోనసీమ జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న సిహెచ్.సత్తిబాబు రానున్నారు. ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా డిప్యూటీ కలెక్టర్ల బదిలీలు జరిగాయి. ఈ నేపథ్యంలో మూడు నెలల క్రితమే బాపట్ల డిఆర్‌ఒగా వచ్చిన వెంకటరమణ బదిలీ అయ్యారు.

బిజెపిని తరిమికొడదాం..

- కేంద్రం బాటలోనే వైసిపి పాలన
- 16న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి
- సదస్సులో వక్తల పిలుపు

మాట్లాడుతున్న చుండూరి రంగారావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కేంద్రంలో రైతాంగ, కార్మిక, వ్యవసాయ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోసకారి బిజెపి ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికలలో తరిమికొట్టాలని కోరుతూ ఈ నెల 16న దేశవ్యాప్తంగా నిర్వహించే పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఒంగోలు ఆచార్య రంగా కిసాన్ భవన్‌లో సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం సదస్సు నిర్వహించారు. సదస్సులో ముఖ్యఅతిథిగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా మోసగిస్తుందన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, గనులు, విద్యుత్, అటవీ సంపద, రవాణా, బ్యాంకింగ్, ఎల్ఐసి వంటి సంస్థలన్నింటినీ అదానీ, అంబానీ కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పచూస్తోందన్నారు. దాదాపు ఏడాది పాటు దేశవ్యాప్తంగా రైతులు ఢిల్లీ నడిబొడ్డున చేపట్టిన ఉద్యమానికి తలొగ్గిన ప్రధాని మోడీ రైతాంగ సమస్యల పరిష్కారానికి లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో విఫలమయ్యారన్నారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు అన్ని పంటలకు సీటు ప్లస్ 50 శాతం ప్రకారం మద్దతు ధర నిర్ణయించి, చట్టబద్ధ హామీ ఇచ్చిన మోడీ ఆ హామీలను తుంగలో తొక్కి పాలన సాగిస్తున్నారన్నారు. దేశంలోని కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కార్మిక కోడ్లుగా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా కార్పొరేట్ శక్తుల ఎదుట నిలపాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికలలో మోసగారి బిజెపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. సదస్సుకు అధ్యక్షత వహించిన ఆచార్య కిసాన్ సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య మాట్లాడుతూ రైతుల రుణమాఫీ రుణ ఉపశమన చట్టం తేవాలన్నారు. ఆహార భద్రత చట్టాన్ని పటిష్ట పరచాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకొని స్మార్ట్ మీటర్ల బిగింపును నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దుచేసి పాత పద్ధతిలో 44 కార్మిక చట్టాలను అమలులోకి తేవాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ 26 వేలు అమలు చేయాలన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలన్నారు. కడపలో ఉక్కు కర్మాగారాన్ని నిర్మించాలని, లేకపోతే రానున్న ఎన్నికలలో బిజెపిని భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. ప్రత్యేక హెూదాను నిరాకరించిందని, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ఇవ్వాల్సిన ప్రత్యేక ప్యాకేజీలు అమలు చేయడం లేదన్నారు. రైల్వే జోన్ను ఎగనామం పెట్టారని, కష్ణా జలాల కంపెనీలో రాష్ట్రానికి తీరని ద్రోహం తలపెట్టారన్నారు. రామన్న ఎన్నికలలో రాష్ట్రానికి తినని ద్రోహం చేసిన బిజెపి ప్రభుత్వాన్ని, వాటికి మద్దతుగా నిలిచే పార్టీలను తరిమి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డే హనుమా రెడ్డి మాట్లాడుతూ భూ హక్కుల చట్టం ను వెంటనే రద్దు ▶ 2లో

డ్వాక్రా గ్రూపుల్లో

రూ.100 కోట్ల కుంభకోణం.!

- అవినీతి అక్రమాలపై సిట్ వేసే దమ్ముందా.?
- ఎమ్మెల్యే బాలినేనికి టిడిపి నేతల సూటి ప్రశ్న

5లో

గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

- త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు
- అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రప్రభుత్వం గృహనిర్మాణాలకు, ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ నిర్మాణాల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించి.. త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, డిఈఈలు, ఏఈలు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమావేశమై జిల్లాలో అమలు జరుగుతున్న హౌసింగ్ కార్యక్రమం ప్రాధాన్యత భవన నిర్మాణాల పురోగతి, జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం అమలు, ఉపాధి హామీ అమలు తీరు, ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ, జగన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమం అమలు, ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం రిజిస్ట్రేషన్, డెయిరీ యూనిట్ల గ్రౌండింగ్ అంశాలపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గహ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయడానికి స్టేజిల వారీగా లక్ష్యాలను నిర్ధేశించామన్నారు. అందుకనుగుణంగా అధికారులు నిర్మాణాలను వేగవంతం చేసి నిర్ణీత కాలవ్యవధి లోపల పూర్తి చేయాన్నారు. ప్రత్యేక డ్రైవ్‌లో నిర్దేశించిన గహ నిర్మాణాలు పూర్తి కాకపోవడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. పనుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని, ఎట్టి పరిస్థితుల్లోనూ లక్ష్యాలను అధిగమించాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉపాధి హామీలో అమలు జరుగుచున్న పనుల పురోగతిపై సమీక్షిస్తూ కూలీలకు పనులు కల్పనలో ఎంపిడిఒలు, ఏపిఒలు ▶ 2లో

గృహనిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ఉపాధి హామీలో చేపట్టాల్సిన పనులను గుర్తించడంతో పాటు ఎస్‌సి, ఎస్‌టి కుటుంబాలకు ప్రాధాన్యత ఇస్తూ వారికి 100 రోజులు పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు మరియు హెల్త్ క్లినిక్ ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో మొత్తం 1080 భవనాలు చేపట్టగా ఇప్పటి వరకు 821 భవనాలు పూర్తి అయ్యాయని, మిగిలిన భవనాలు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తి అయిన భవనాలను త్వరగా ప్రారంభించుకొని వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు.

ఈ నెల 9న నేషనల్ డీ వార్మింగ్ డే సందర్భంగా జిల్లాలోని అన్నీ స్కూల్స్, కళాశాలల్లో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు పిల్లలకు నులి పురుగుల మాత్రలు వేయాలని, అందుకనుగుణంగా మున్సిపల్, గ్రామీణ ప్రాంతాల్లో కార్యక్రమం విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి వంద శాతం కార్డులు పంపిణీ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. అర్హత వున్న ప్రతి ఒక్కరినీ ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 16న సిఎం చేయూత పథకంలో లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేస్తున్నారని, ప్రీ లాంచింగ్, పోస్ట్ లాంచింగ్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు డెయిరీ యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సిఇఒ జాలిరెడ్డి, హౌసింగ్ పీడీ పేరయ్య, డ్వామా పీడీ కె.శీనారెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ ఎస్ఈ కొండయ్య, సిపిఒ వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ఒ డాక్టర్ ఎస్. రాజ్యలక్ష్మి, సచివాలయాల నోడల్ అధికారి ఉషారాణి, డిఆర్‌డిఏ పీడీ టి వసుంధర, మున్సిపల్ అధికారులు, ఎంపిడిఓలు, సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

బిజెపిని తరిమికొడదాం..

(మొదటిపేజీ తరువాయి)

చేయాలన్నారు. జిల్లాలోని పాడి రైతులను ఆదుకోవాలన్నారు. అమూల్‌కు కట్టబెట్టిన ఒంగోలు డెయిరీని ప్రభుత్వం తన నియంత్రణలో తీసుకొని ప్రభుత్వమే డెయిరీనీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. జామాయిల్, సుబాబుల్, సరుగుడు కర్రకు గిట్టుబాటు ధరలు కల్పించి వాటిని అమలు చేయాలని అన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరారెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని వెలిగొండ ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నిధులు ఇచ్చి నిర్వాసితులను ఆదుకుని, ప్రాజెక్టును నీటితో నింపాలని డిమాండ్ చేశారు. గుండ్లకమ్మ ప్రాజెక్టుకు విరిగిపోయిన2,3 గేట్లను వెంటనే నిర్మించాలన్నారు. కరువు తుఫాను నష్టపరిహారాలను వెంటనే ఇవ్వాలని, అందరికీ పంటల బీమా కల్పించాలని డిమాండ్ చేశారు.

అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం సామాన్య ప్రజల నిత్యావసర వస్తువులపై జిఎస్‌టి పేరుతో పన్నులు వసూలు చేయడం దుర్మార్గమన్నారు. రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాన్ని గద్దె దించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని కోరారు. ఈనెల 16న తలపెట్టిన పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్ లను జయప్రదం చేయాలన్నారు. సదస్సులో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కోడూరి నాంచార్లు, ఏఐకెఎస్ఎస్ నాయకులు భీమవరపు సుబ్బారావు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్‌డి మౌలాలి, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణానిధి, ఏఐటిసియుసి జిల్లా నాయకులు పివిఆర్ చౌదరి పాల్గొని ప్రసంగించారు.

టిడిపిలో బీసీలకు సముచిత స్థానం

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలకు సముచిత స్థానం కల్పించింది తెలుగుదేశం పార్టీయేనని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బుధవారం మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జయహో బీసీ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి కొల్లు రవీంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో బీసీల కోసం ప్రత్యేక మేనిఫెస్టో రూపొందిస్తామని తెలిపారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత, బటన్ నొక్కితే బీసీ సర్టిఫికెట్ అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. బీసీలకు అవసరమైన ఇన్‌పుట్ సబ్సిడీ, వారికి అనుకూల విధానాలు రూపొందిస్తామని అన్నారు. బీసీలు బలహీనులు కాదు, బలవంతులన్నదే టీడీపీ నినాదమన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలకు సముచిత స్థానం కల్పించింది తెలుగుదేశమేనని గుర్తు చేశారు. ఇప్పటికే మినీ మేనిఫెస్టోలో బీసీలకు రక్షణ చట్టం పేరిట ప్రాధాన్యమిచ్చామని, టీడీపీ అధికారంలోకి వచ్చాక వారికి శాశ్వత కుల ధ్రువీకరణ పత్రం అందిస్తామని హామీ ఇచ్చారు. బీసీ ఉపకులాలకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి వారికే ఖర్చు చేస్తామన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక బీసీలను తీవ్ర ఇబ్బందులు పెట్టినట్లు యువగళం పాదయాత్రలో బీసీలు స్వచ్ఛందంగా పెద్దఎత్తున పాల్గొని లోకేష్ ఎదుట పలుమార్లు ప్రస్తావించారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్లు తగ్గించడంతో 16 వేల మంది బీసీలకు అవకాశం లేకుండా చేసిందని మండిపడ్డారు. 8 వేల ఎకరాల బీసీల అసైన్డ్ భూములను వెనక్కు తీసుకుందని, 'ఆదరణ' పథకాన్ని రద్దు చేసిందని అన్నారు. అంతేకాకుండా బీసీల కోసం పోరాడుతున్న టీడీపీ నేతలపై అక్రమ కేసులు బనాయించి, వేధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోకేష్, యనమల రామకృష్ణుడు, అయ్యన్నపాత్రుడు, కొల్లు రవీంద్ర, అచ్చెన్నాయుడులపై అక్రమ కేసులు పెట్టారని, ఇలాంటి తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన పార్టీలతో కూడిన మిశ్రమ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, జనసేన ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇన్‌ఛార్జి కందుల రామిరెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం నాయకులు వక్కలగడ్డ మల్లిఖార్జున్, జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మాం, టిడిపి యువ నాయకుడు కందుల విఘ్నేష్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు షేక్ మౌలాలి, కొప్పుల శ్రీను, దూదేకుల మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అభివాదం చేస్తున్న టిడిపి నాయకులు

సర్దుకుపోవడమే.!

(మొదటిపేజీ తరువాయి)

బాలినేని పార్టీలో ఉంటే సర్దుకుపోవడం.. లేకుంటే ఆయన దారి ఆయన చూసుకోవడం అనేదే ముందున్న ఎజెండాగా కనిపిస్తోంది. బాలినేని కూడా రానురానూ తాను తన ఒంగోలును చూసుకుంటే చాలనే భావనకు వచ్చేశారు. జరగాల్సిందేదో జరుగుతుందనే భావనలో ఉన్నారు. ఇప్పటికే బాలినేనికి ప్రాధాన్యత తగ్గించినందున నియోజకవర్గాల్లో పార్టీకి తగిన శాస్తి చేయాలనే ఆలోచనలోనే ఉన్నారు. బాలినేని అనుచరగణం అంతా అసంతృప్తిలోనే ఉన్నారు. ప్రధానంగా ఇద్దరు మంత్రులు పోటీ చేసే స్థానాల్లో గండం పొంచి ఉంది. బాలినేనిని కేవలం ఒంగోలు నియోజకవర్గానికే పరిమితం చేస్తే ఎన్నికల్లో ఫలితాలు ఎలా ఉంటాయో చూపిస్తామనే చర్చను ముందుకు తెస్తున్నారు. వీరికి బాలినేని ఎలాంటి సంకేతాలు ఇస్తారో కూడా చూడాలి. ఆయనైతే ఇతర నియోజకవర్గాల్లో పెద్దగా జోక్యం చేసుకునేలా కనిపించడం లేదు. మనది మనం చూసుకుంటే చాలనే మాటలనే ఆయన్ను కలిసిన అనుచరులకూ చెబుతున్నారు. ఎంపీ అభ్యర్థిని కూడా అధికారికంగా ప్రకటించాక గానీ బాలినేని ఎలాంటి ఆలోచనలోఉంటారో చూడాలి. ఆయన వ్యూహం మారుతుందా? సర్దుకుపోతారా? అనేదీ తేలనుంది.

సమావేశంలో మాట్లాడుతున్న ముత్తుముల అశోక్‌రెడ్డి

అన్ని విధాలుగా ఆదుకుంటాం

- పార్టీ అధికారంలోకి రాగానే బీసీ సంరక్షణ చట్టం
- జయహో బీసీ కార్యక్రమంలో నూకసాని బాలాజీ

ప్రజాశక్తి-గిద్దలూరు

రాష్ట్రంలోని బీసీలను అన్ని విధాలుగా ఆదుకునే బాధ్యత తెలుగుదేశం పార్టీదే అని ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ బీసీలకు భరోసానిచ్చారు. విట్టా సుబ్బరత్నం కళ్యాణం మండపంలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ మాట్లాడారు. తెలుగుదేశం పార్టీకి ఎల్లవేళల వెన్నుదన్నుగా నిలిచింది బీసి సోదరులే అని అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బీసీలకు పెద్ద పీట వేసి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. బీసీ సోదరుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి బీసీలపై దాడులు చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నారని, వైసీపీ నాయకుల దాడులకు అనేకమంది బీసీలు అసువులు బాసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ సోదరులకు రక్షణ చట్టం అమల్లోకి తెస్తామని, బీసీ సోదరుల పై దాడులు చేయాలంటే వణుకు పుట్టేలా తెలుగుదేశం పార్టీ చర్యలు తీసుకుంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీ సోదరులు, అన్నీ వర్గాల ప్రజలు టీడీపీ జనసేనల కు మద్దతుగా నిలిచి వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలపాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు తాగు నీటి సమస్యకు 100 కోట్ల నిధులు, గ్రామాలలో నీటి సమస్య పరిష్కారం కోసం మంజూరు చేయించానని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి కోసం 100 కోట్ల నిధులు మంజూరు చేయించానని అన్నారు.

వెలిగొండను పూర్తిస్థాయిలో నిర్మించాలి

ప్రజాశక్తి-మార్కాపురం

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో నిర్మించాలని, నిర్వాసితులను మెరుగైన ప్యాకేజీతో తక్షణమే ఆదుకోవాలని ఏపి రైతుసంఘం జిల్లా నాయకులు జివి.కొండారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట పశ్చిమ ప్రాంత రైతులు, వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోని ముంపు గ్రామాల నిర్వాసితులతో ధర్నా జరిగింది. ధర్నాకు డి సోమయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు డి.తిరుపతిరెడ్డి, గంగిరెడ్డి రాజశేఖరరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుమ్మా బాలనాగయ్య, సిఐటియు నాయకులు పి.రూబెన్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు జవ్వాజి రాజు, డివైఎఫ్ఐ నాయకులు జి.కొండయ్య, ఏనుగుల సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీ వారి కోర్టులో

E.P NO : 74/2023
in
OS NO : 505/2018

పోతినేని వేంకటేశ్వర్లు ...డిక్రీ హోల్డర్
మరియు
చంద్ర మోహనరావు ....జడ్జిమెంట్ డెటార్

To
చంద్ర మోహన రావు,
S/o. వెంకటస్వామి, డోర్ నెం 7-228 (1),
8వ లైన్, సుజాతనగర్, ఒంగోలు పట్టణం
మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు EPలో DHR మీపై డిక్రీ పైకము వసూలు నిమిత్తము మీ అస్థిని జప్తు చేయుటకు C.P.Cలోని ఆర్డర్ 21 రూల్ 54 ప్రకారం నోటీసులు పంపినను జారీ కానందున కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా నోటీసుకు ఆర్డరు వేసి నారు. కావున పైన తెలిపిన కోర్టులో తే 23-02-2024 దిన ఉదయం గం. 10-30 ని.లకు స్వయం గా గాని లేక వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు వున్న యెడల తెలుపకొనవలెను. లేనిచో మీ పరోక్షము లో తీర్మానము చేయబడునని తెలియచేయడమైనది.

// కోర్ట్ వారి ఉత్తర్వుల ప్రకారం //

వాయిదా తేదీ : 23-02-2024.
ఒంగోలు
06-02-2024. ఇట్లు

సి.శివకుమార్
వాది తరపున అడ్వోకేటు,
ఒంగోలు
సెల్ : 9985872659.

మహారాజశ్రీ ఒంగోలు 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

యం.వి.ఓ.పి నెం:97/2020

దూదిపల్లి వెంకటపూర్ణచంద్రరావు వగైరా.. పిటిషనర్లు
వర్సెస్
ఆర్. సుధవగైరా ... రెస్పాండెంట్లు

To
R1) ఆర్.సుధ S/o వెంకటరామయ్య,
వెంకటేశ్వర నగర్ 1 వ లైను, లాయర్ పేట,
లారీ డ్రైవర్, బేరింగ్ నెంబర్ AP27 TU 9299,
ఒంగోలు

పై నెంబరున పిటిషనర్లు వారి కుమార్తె మోటారు వాహనం ప్రమాదం వలన మరణించగా పరిహారం కోరుచూ పిటిషను దాఖలు చేయగా పై తెలిపిన ఒకటో రెస్పాండెంట్ వారికి ఎన్ని పర్యాయ ములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలా యాపన చేయుచుండుట చేత మీకు పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు జారీ చేయించులాగు అవసరమగు ఉత్తర్వులు దయచేయించినారు కావున మీరు తే 28-02-2024 దీన పై కోర్టు వారి ఎదుట ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల తెలుపుకొనవలెను లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలుసుకునేది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ : 28-02-2024. ఇట్లు

కొమ్మనబోయిన పిచ్చయ్య
అడ్వకేట్
గోల్డెన్ టవర్స్,ఒంగోలు

మహారాజ శ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారు కోర్టులో

O.S.No.540/2020

కెనరా బ్యాంక్, కర్నూల్ రోడ్డు బ్రాంచ్, ఒంగోలు
రిప్రజంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ ....వాది
Vs.
మన్నె విష్ణుప్రియ వగైరాలు .... ప్రతివాదులు

To
D1: Manne Vishnu Priya, D/o.Manne Kishore, R/o. Flat No.504, Beside Kalaniketan, Mangamur Road, Ongole, Prakasam District.
D2: Manne Kishore S/o. Manne Venkaiah, R/o.Flat No.504, Beside Kalaniketan, Mangamur Road, Ongole, Prakasam District.
D3: Challa Harinarayana S/o.China Venkaiah, R/o.Door No.48-1-115, Maratipalem, Ongole, Prakasam District.

పై కేసులో మీకు నోటీసులు నిమిత్తం అనేక పర్యాయాలు రిజిష్టరు పోస్టుద్వారా, కోర్టుద్వారా నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయు చున్నందున. కోర్టువారి వుత్తర్వుల ప్రకారం ఈ పేపరు ద్వారా మీకు నోటీసులు పంపడమైనది. కావున మీరు 22-02-2024న పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గంటలకు స్వయంగా గాని, లాయరుద్వారా గాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియడల యిందుమూలంగా తెలియపరచటమైనది. మీపరోక్షమున తీర్మానించబడునని ఇందుమూల ముగా తెలియపరచడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 22-02-2024 ఇట్లు

బొడ్డు రామలింగం
వాది తరపున అడ్వకేట్
ఒంగోలు

అప్పుల బాధతో మహిళ ఆత్మహత్య?

- అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు

ప్రజాశక్తి-వేటపాలెం

అప్పుల బాధతాళలో ఓ మహిళ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన వేటపాలెం పరిధిలోని నాయనపల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... చీరాల మండలం ఈపురుపాలెంకు చెందిన గుత్తి భ్రమరాంబ (35)కు పదేళ్ల క్రితం వేటపాలెం మండలం పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన శ్రీమన్నారాయణతో వివాహమైంది. వారికి ఇద్దరు సంతానం ఉన్నారు. గతంలో ఈపురుపాలెంలో రోల్డ్‌గోల్డ్ షాప్ పెట్టుకొని జీవనం సాగించారు. వ్యాపారంలో నష్టం రావడంతో దుకాణాన్ని ఎత్తివేశారు. అనంతరం శ్రీమన్నారాయణ చీరాలలో ఓ హోటల్‌లో పనిచేస్తూ

ఆత్మహత్య చేసుకున్న భ్రమరాంబ

కుటుంబాన్ని పోషిస్తున్నాడు. దుకాణం కోసం తీసుకున్న అప్పులు చెల్లించాలని బాకీలు ఇచ్చిన గుత్తి భ్రమరాంబ, శ్రీమన్నారాయణపై ఒత్తిడి చేస్తున్నారు. అప్పుల వారి వేధింపులతో కారణంగా భ్రమరాంబ, శ్రీమన్నారాయణ తరచూ గొడవ పడుతున్నారు. ఈ నేపథ్యంలో మరో సారి గొడవపడ్డారు. చివరకూ మాట మాట పెరిగి ఇద్దరి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. శ్రీమన్నారాయణ అలిగి భ్రమరాంబకు చెప్పకు పెట్టకుండా ఊరు విడిచి వెళ్ళిపోయాడు. దీంతో మనస్థాపానికి గురైన భ్రమరాంబ మంగళవారం పిల్లలను స్కూలుకు పంపించింది. అనంతరం ఇంటిలోని ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సాయంత్రం మూడు గంటల సమయంలో భ్రమరాంబ అక్క చుట్టపోచూపుగా నాయనపల్లికి వచ్చింది. ఎంతకీ తలుపులు తీయకపోవడంతో అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని తలుపులు పగుల కొట్టి చూడగా భ్రమరాంబ ఉరేసుకొని చనిపోయి ఉంది. పోస్టుమార్టం మతదేహాన్ని చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. వేటపాలెం ఎస్ఐ జి. సురేష్ అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

11న గోపీనాథ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణ పరిధిలోని కొత్తూరులో నూతనంగా నిర్మించిన గోపీనాథ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఈనెల 11న ప్రారంభిస్తున్నట్లు సీనియర్ వైద్యులు దర్శి గోపీనాథ్ మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, వైసిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, ఆర్‌డిఒ పాలపర్తి జాన్ ఇర్విన్, డిఎస్‌పి రామరాజు, కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, వాసవీ సత్ర సముదాయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, మాజీ వైస్ చైర్మన్ వివి.మనోహరరావు హాజరు కానున్నట్లు

ప్రారంభానికి సిద్ధమవుతున్న హాస్పిటల్

తెలిపారు. తమ వైద్యశాలలో అన్ని రకాల వైద్య సేవలు 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కనిగిరి నియోజకవర్గ పరిధిలోని ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలని గోపీనాథ్ కోరారు.

రిజిస్ట్రేషన్ ప్రక్రియ పరిశీలన

ప్రజాశక్తి-కొత్తపట్నం

జగనన్న లేఅవుట్‌లో లబ్ధిదారులకు ఇచ్చిన ఇంటి నివేశ స్థలాల పట్టాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ గోపాల్ కష్ణ మంగళ వారం పరిశీలించారు. అల్లూరు రెవెన్యూ పరిధిలోని అల్లూరు, కొత్తపట్నం సచివాలయాల్లో చేపట్టిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. అల్లూరు సచివాలయం-12 పరిధిలో మొత్తం 308 మంది లబ్ధిదారులకు 128 మందికి రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు. కొత్తపట్నం సచివాలయం పరిధిలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ సాంకేతిక కారణాల వీలు కాలేదు. దీంతో జాయింట్ కలెక్టర్ గోపాలకష్ణ

రిజిస్ట్రేషన్‌ను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

విజయవాడ సెక్రటేరియట్‌కు ఫోన్ చేసి సత్వరమే సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఎస్ సురేష్ , ఉప తహశీల్దారు అర్జున్ రెడ్డి, ఇఒఆర్‌డి బాల చెన్నయ్య, అల్లూరు, కొత్తపట్నం కార్యదర్శులు రామారావు, అల్లయ్య, ఎఎస్ఒ కోటేశ్వరరావు, విఆర్‌ఒలు సురేష్, వినోద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు ఆసరా చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-వెలిగండ్ల

అక్కా, చెల్లెమ్మలు జగనన్నకు అండగా నిలవాలని వైసిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ కోరారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద వైఎస్ఆర్ ఆసరా నాల్గో విడుత వేడుకలు ఎంపిపి రామన అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ యాదవ్ మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు డ్వాక్రా మహిళలకు నాలుగు విడతలుగా రుణమాఫీ చెక్కులు అందజేసినట్లు తెలిపారు. వెలిగండ్ల మండలంలో 520 గ్రూపులకు సంబంధించిన 5167 మందికి రూ.4.21,64,000 అందజేసినట్లు తెలిపారు. అనంతరం ఆసరా చెకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం ఎం.లక్ష్మీనారాయణ, జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు రామన తిరుపతిరెడ్డి, నాగూర్‌యాదవ్, జార్జి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు దేవసహాయం, సింగిల్ విండో అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వర్లు, సచివాలయ మండల కన్వీనర్ పొల్లా సుబ్రమణ్యం, వైసిపి మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, నాయకులు కటికల వెంకటరత్నం, వెలిగండ్ల సర్పంచి తాతపూడి సురేష్‌బాబు, జాలపాలెం సర్పంచి శ్యామల



ఆసరా చెక్కులు పంపిణీ చేస్తున్న దద్దాల నారాయణ యాదవ్

కష్ణారెడ్డి, ఎస్‌సిసెల్ అధ్యక్షులు గోనా జేమ్స్, దాదా సోమయ్య, పాణ్యం మురళి, బీసీసెల్ అధ్యక్షుడు ఏలికా రమణయ్య, సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ తాతపూడి నాని, ఆదిరెడ్డి, శేఖర్‌రెడ్డి, వెలుగు సిసిలు అచ్చయ్య, సరళ ,రత్నకుమారి , సునీత, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు : ఆడబిడ్డల ఆర్థిక ఎదుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తున్నట్లు వైసిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు.రెవెన్యూ కార్యాలయం వద్ద డ్వాక్రా మహిళలకు వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత చెక్కులు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం అక్క చెల్లెమ్మలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ఎవరి మీద ఆధారపడకుండా తమ స్వశక్తి నిలబడేలా సిఎం జగన్ భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. మండలంలో రూ.2.54 లక్షలు డ్వాక్రా మహిళలకు అందజేసినట్లు తెలిపారు. అనంతరం ఎంపిపి గాయం సావిత్రి చేతుల మీదుగా డ్వాక్రా మహిళలకు ఆసరా చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గాయం బలరామిరెడ్డి, పిడిసిసి బ్యాంకు చైర్మన్ వై.మారుతీ ప్రసాద్ రెడ్డి, సొసైటీ చైర్మన్ యక్కంటి శ్రీనివాసరెడ్డి,కనిగిరి జడ్‌పిటిసి మడతల కస్తూరి రెడ్డి, కనిగిరి ఎంపిపి దంతులూరి ప్రకాశం,పిసిపల్లి ఎంపిపి అత్యాల జఫన్య, వైసిపి యూత్ అధ్యక్షుడు భవనం కష్ణారెడ్డి, కటికల వెంకటరత్నం, సచివాలయాల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, వైస్ ఎంపిపిలు రుద్రపాటి శోభ, కొదమల బెంజిమెన్, ఏరియా కోఆర్డినేటర్ కత్తి కళ్యాణ్, ఎంపిటిసి నారాయణస్వామి, రైతు విభాగం అధ్యక్షులు సాంబశివారెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఎస్‌సి సెల్ నాయకుడు గురు ప్రసాద్, ఆదినారాయణ రెడ్డి, సిసిలు అశోక్ కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదిపై కేసు నమోదు

ప్రజాశక్తి-పొదిలి

వివిధ కేసుల్లోని నిందితులను జామిన్‌పై విడుదల చేయించేందుకు నకిలీ ధృవపత్రాలు సమర్పించి కోర్టులను మోసగించేందుకు ప్రయత్నించిన ఒంగోలుకు చెందిన న్యాయవాది కృష్ణారావుపై రెండు కేసులు నమోదు చేసినట్లు స్థానిక ఎఎస్ఐ రంగారావు మంగళవారం తెలిపారు. గతంలోనూ ఓ కేసులోని నిందితులకు జామీన్ ఇప్పించేందుకు జామీనుదారుల నకిలీ ధ్రువపత్రాలు కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో న్యాయవాది కృష్ణారావు సమర్పించినట్లు తెలిపారు. ఆ పత్రాలను పరిశీలించి నకిలీవని తేలడంతో కృష్ణారావుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదే విధంగా పొదిలిలో ఓచోరీ కేసు, కొనకనమిట్లలో రోడ్డు ప్రమాదంలోని నిందితులను జామీను ఇప్పించేందుకు పొదిలి కోర్టులో నకిలీ ధ్రువపత్రాలు సమర్పిం చినట్లు తెలిపారు. కోర్టు సూపరింటెండెంట్ ఆ పత్రాలను పరిశీలించినట్లు నకిలీ పత్రాలుగా గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో కృష్ణారావుపై రెండు క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు ఎఎస్ఐ తెలిపారు.

హత్య కేసులో నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి-మార్కాపురం

స్థానిక ఆర్‌టిసి డిపో ఎదురుగా ఉన్న బోడపాడు రోడ్డులోని ఈశ్వరమ్మ దేవాలయం సమీపంలో మూడు రోజుల క్రితం తోట శ్రీను(45) అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. ఈ కేసులో నిందితులైన నల్లబోతుల రవిశేఖర్, మోతుకూరి పవన్‌కుమార్‌ను మంగళవారం అరెస్ట్ చేసిన సిఐ ఆవుల వెంకటేశ్వర్లు తెలిపారు.తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ వివరాలు వెల్లడించారు. మద్యం తాగి ఆటోలో వెళుతుండగా తోట శ్రీనును కిందకు నెట్టివేయడంతో చనిపోయినట్లు తెలిపాడు. నిందితులను కోర్టుకు హాజరుపర్చగా రిమాండ్ విధించినట్లు ఆయన చెప్పారు. విలేకరుల సమావేశంలో పట్టణ ఎస్ఐ షేక్ అబ్దుల్ రహమాన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బాపట్లలో యువకుడు హత్య

ప్రజాశక్తి-బాపట్ల

స్నేహితుడిపై దాడిని అడ్డుకో బోయిన ఘటనలో ఓ యువకుడు హత్యకు గురయ్యాడు. ఈ ఘటన బాపట్ల సూర్యలంక రహదారిలో కనకాద్రి నగర్ వద్ద మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు

హత్యకు గురైన సుమంత్

తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యలంక రహదారి లోని ఓ రెస్టారెంట్ వద్ద రాహుల్ అనే యువకుడిపై దాడి చేశారు. దాడిని అడ్డుబోయిన బాపట్ల పెయింటర్స్ కాలనీకి చెందిన గోరంట్ల వెంకట సుమంత్ (32) హత్యకు గురయ్యాడు. క్షతగాత్రుడు రాహుల్ చీరాల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. హత్యకు దారి తీసిన కారణాలను సేకరిస్తున్నట్లు పట్టణ సిఐ శ్రీనివాసులు తెలిపారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి-కొండపి

తపాలా కార్యాలయం ద్వారా అమలు చేస్తున్న పొదుపు పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలకు లబ్ధి చేకూరేలా చూడాలని జిల్లా సీనియర్ సూపరింటెండ్ పోస్టర్ అధికారి ఎం.హరిప్రసాదు శర్మ తెలిపారు. కొండపిలోని సబ్ పోస్టు కార్యాలయంలో జిడిఎస్ ఉద్యోగులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ శర్మ మాట్లాడుతూ గ్రామీణ తపాల జీవిత బీమా, తపాలా బీమా, రికరింగ్‌డిపాజిట్ , సేవింగ్ బ్యాంక్, సుఖన్య సంవృద్ధి ఖాతాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. సౌత్ సబ్ డివిజన్ అధికారి రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ పోస్టల్‌శాఖ లో కొత్తగా వచ్చిన ఆన్‌లైన్ అకౌంట్ ద్వారా ప్రమాద బీమా పథకాల గురించి ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్టుమాస్టర్లు, గ్రామీణ తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు

మున్సిపల్ కార్మికుల ధర్నా

అద్దంకి : మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం గత నెల్లో మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మెలో పాల్గొన్న సంగతి ప్రజానీకానికి తెలుసని అన్నారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరిస్తామని సమ్మెను తాత్కాలికంగా ఉపసంహరించు కోవాల్సిందిగా చర్చల చర్చల సందర్భంగా ఒప్పుకున్నట్లు చెప్పారు. సిఐటియు రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు కార్మికులు సమ్మెను నిలుపుదల చేశారు. రోజులు గడుస్తున్న కార్మిక సమస్యలు ప్రభుత్వం ఇంత వరకు పరిష్కరించలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి కార్మిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. కనీస పనికి కనీస వేతనం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పి తిరుపతిరెడ్డి, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు పి ఆదాం, భీష్మ, అంజమ్మ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మీరా సాహెబ్‌కు నివాళులర్పిస్తున్న తహశీల్దారు విష్ణు

విఆర్ఎ మృతికి సంతాపం

ప్రజాశక్తి - యద్దనపూడి

యద్దనపూడి గ్రామ రెవెన్యూ సహాయకుడిగా పనిచేయుచున్న షేక్ మీరా సాహెబ్ (60) ఆకస్మికంగా మంగళవారం యద్దనపూడి గ్రామంలో మృతి చెందారు. ఆయన సుమారుగా 30ఏళ్ల నుండి గ్రామస్తులకు విఆర్ఎగా పనిచేసి అందరి మన్ననలు పొంది ఉన్నారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. యద్దనపూడి ఇన్చార్జి తాసిల్దారు విష్ణు ప్రసాదు భౌతిక గాయాన్ని సందర్శించారు. మృతదేహానికి నివాళులు అర్పించారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతునికి మండలంలోని అధికారులు, వీఆర్వోలు, వీఆర్ఎలు హాజరై నివాళి అర్పించారు.

నివాళులర్పిస్తున్న ఆనంద్ బాబు

ఆనందబాబు విస్తృత పర్యటన

ప్రజాశక్తి - వేమూరు

మాజీ మంత్రి నక్క ఆనందబాబు నియోజకవర్గంలోని విస్తృతంగా మంగళవారం పర్యటించారు. వేమూరి మండలం కుచ్చెళ్ళపాడు మాజీ సర్పంచి తాడికొండ వెంకట సుధీర్ బాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పరామర్శించారు. చుండూరు మండలం పెనుగుదురు పాడు గ్రామంలో టిడిపి నాయకులు మంచాల ప్రసాదు కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అమర్తలూరు మండలం గోవాడ గ్రామంలో టిడిపి మాజీ అధ్యక్షులు కాట్రగడ్డ సాంబశివరావు, పెద్దపల్లి ప్రసాద్, వెలిఒలు కిట్టయ్య భార్య పార్వతి అనారోగ్య కారణాలతో మృతి చెందగా వారి మృత దేహాలకు నివాళు లర్పించారు. ఆయా కుటుంబాలకు సానుభూతిని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాల, కళాశాల ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామానికి కనీసం ప్రభుత్వ పాఠశాల, కళాశాల లేకపోవటంతో పేద విద్యార్థు లు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణం వీటిని ఏర్పాటు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం స్పందనలో కలెక్టర్ రంజిత్‌బాషాకు మంగళవా రం వినతి పత్రం అందజేశారు. స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి కలెక్టర్ రంజిత్ భాష హాజరై ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు. అధిక శాతం భూ సమస్యలు, నివేశన స్థలాల పట్టాల సమస్యలు, వివిధ రకాల సమస్యలపై ప్రజలు వినతి పత్రాలు అందించగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపా ధ్యక్షులు పి మనోజ్ ఆధ్వర్యంలో తెలుగు లిపికి ఆరాధ్యమైన భట్టిప్రోలుకు, ప్రాచీన చరిత్ర గలిగిన బౌద్ధ స్తూపం కలిగిన భట్టిప్రోలుకు కనీసం ప్రభుత్వ పాఠశాల, జూనియర్, డిగ్రీ

స్పందనలో వినతి పత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కళాశాల లేకపోవడంతో భట్టిప్రోలు పరిసర ప్రాంతాల్లోని పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. గతంలో భట్టిప్రోలుకు ఎయిడెడ్ జూనియర్, డిగ్రీ కళాశాల ఉండగా ప్రభుత్వ విధానాల కార ణంగా అవి మూతపడ్డాయని వివరించారు. వీటి స్థానంలో ఎలాంటి కళాశాలలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని, తక్షణం జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల లేకపోవ టం, ఉన్న ఎయిడెడ్ కళాశాల కూడా ప్రభుత్వ ఉపాధ్యా యుల నియామకం లేక విద్యార్థుల సంఖ్యా తగ్గిపోతుందని అన్నారు. స్పందించిన కలెక్టర్ రంజిత్ భాష కళాశాల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. ఇక్కడ నెలకొన్న భూ సమస్యలు కూడా పదేపదే పురాతం అవుతున్నాయని, వాటిపై అధికారులు దృష్టి సారించి తక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో జెసి సిహెచ్ శ్రీధర్, రేపల్లె ఆర్డీఓ హిలా షారోన్, తహాశీల్దారు సుభద్ర, ఎంపీడీఓ మల్లికార్జునరావు, ఎంపీపీ డివి లలిత కుమారి, జెడ్పిటిసి టి ఉదయ భాస్కరి, సర్పంచి ధారా రవికిరణ్మయి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

ఎంవి చట్ట సవరణ జీవోను రద్దు చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

కేంద్ర ప్రభుత్వం మోటారు వాహన చట్టంలో సవరణ చేస్తూ 2023 డిసెంబర్ 21న పార్లమెంట్లో ఆమోదించిన బిల్లును వెనక్కి తీసుకోవాలని సిఐటీయు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్ డిమాండ్ చేశారు. స్థానిక పాత బస్టాండ్ ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోటార్ వాహనాల చట్ట సవరణ జీఓ నెంబర్ సెక్షన్ 106 (1), (2)ను రద్దు చేయాలని అన్నారు. ఈ చట్టం అమలుతో ఆటో డ్రైవర్ల వాహనాలను నడపలేని భయంకరమైన శిక్షలు అమలవు తాయని అన్నారు. ఈ చట్టం అమల్లోకి వస్తే ప్రమాదం జరిగి ఎవరైనా మరణించినప్పుడు డ్రైవర్‌కు పదేళ్ళ జైలు శిక్ష, లేదా రూ10లక్షల వరకు జరిమాన విధించవచ్చని చెప్పుతున్నారు. ప్రమాదాలు జరగడానికి అనేక కారణాలు ఉన్నాయని అన్నారు. అలాంటి సమయంలో డ్రైవర్లను బాధ్యులను చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టంను వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు.

ఆటో డ్రైవర్ల సంతకాలు సేకరిస్తున్న సిఐటియు నేతలు

రాష్ట్రంలో 2019నుండి అమల్లో ఉన్న జీఓ నెంబర్ 21వల్ల అన్ని రకాల ఫీజులు, పెనాల్టీలు పెంచడంతో ఆటో, ట్రక్కు డ్రైవర్లు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ జీఓలు వెనక్కి తీసుకోవాలని కోరుతూ సిఐటియు పంపించే మెమోరాండంపై సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బి తిరుమలరెడ్డి, కె శరత్, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బుచ్చిరాజు , కిషోర్, బ్రహ్మం పాల్గొన్నారు.

ఆసరా చెక్కును అందజేస్తున్న హనిమిరెడ్డి

ఆసరా చెక్కులు అందజేత

ప్రజాశక్తి - పంగులూరు

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లాలని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని వైసిపి ఇన్చార్జి పానెం హనిమిరెడ్డి అన్నారు. స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన వైఎస్సార్ ఆసరా సంబరాల్లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలందరికీ కడుపునిండా తిండి పెడుతున్న జగన్మోహన్ రెడ్డిని ప్రజలు మర్చిపోకూడదని అన్నారు. రాష్ట్రంలోని పేదల కోసం ఎన్నోసార్లు బటన్ నొక్కిన జగన్మోహన్‌రెడ్డిని మరోసారి సిఎంగా చేయడం కోసం ప్రజలంతా రాబోయే ఎన్నికల్లో ఒక్కసారి బటన్ నొక్కాలని కోరారు. పేద కుటుంబం నుంచి వచ్చిన తనకు పేదల కష్టాలు ఏమిటో తెలుసని అన్నారు. పేదల కష్టాలు తీర్చేందుకు తన శక్తివంచన లేకుండా కృషిచేస్తానని చెప్పారు. తాను గత 45రోజులుగా సరైన నిద్ర, సరైన ఆహారం కూడా తీసుకోకుండా రాత్రి పగలు అనే తేడా లేకుండా నియోజ వర్గంలో తిరుగుతున్నానని చెప్పారు. నియోజవర్గ ప్రజలు తనపై ఎనలేని ఆదరాభిమానాలు చూపుతున్నారని చెప్పారు. తనపై చూపుతున్న ప్రేమ, అభిమానాలకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ఆ రుణాన్ని నియోజకవర్గ ప్రజలకు సేవ చేయటం ద్వారా తీర్చుకుంటానని చెప్పారు. ఏదైనా సమస్య ఉంటే ఒక్క ఫోన్ చేస్తే తాను వెంటనే పలుకుతానని హామీ ఇచ్చారు. జగనన్న పథకాలు తీసుకుని వేరే పార్టీలకు ఓటు వేస్తామని చెప్పే వారికి విఒఎలు కౌన్సిలింగ్ ఇచ్చి వైసిపికి ఓటు వేసే విధంగా చేయాలని కోరారు. 2014నుండి 2019వరకు చంద్రబాబు ప్రభుత్వంలో ఎన్ని సంక్షేమ పథకాలు ఇచ్చారో ప్రజలకు వివరించాలని అన్నారు. సంక్షేమ పథకాలు అమల్లో బ్రోకర్లు లేకుండా పథకాలు పేద ప్రజలకే అందే విధంగా అకౌంట్లో వేసి పేద ప్రజలను సొంత బిడ్డలుగా కాపాడిన జగన్మోహన్ రెడ్డిని మరోసారి సిఎంగా చూసేందుకు అందరూ కష్టపడాలని కృషి చేయాలని కోరారు. అనంతరం జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వచ్చే ఎన్నికల్లో వాలంటీర్లు సైనికుల్లా పనిచేసి జగన్ అన్నను మరోసారి సిఎంగా చూడాలని కోరారు. స్థానిక టిటిడి దేవస్థాన కళ్యాణ మండపంలో వాలంటీర్ల సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపుకు వాలంటీర్లు ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఎంపిడిఒ మృత్యుంజయబాబు, డిఆర్‌డిఎ పిడి సిహెచ్ కృష్ణ, ఎంపిపి తేళ్ల నాగమ్మ, జెడ్‌పిటిసి రాయని ప్రమీల, పంగులూరు సర్పంచి గుడిపూడి నాగేంద్రమ్మ, వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి వివి కృష్ణారెడ్డి, బిసి సెల్ మండల కన్వీనర్ భాస్కరరాజు, ఎపిఎం జ్యోతిప్రసాద్, న్యాయవాది పిఎల్ఎన్ ప్రసాద్, వైసిపి నాయకులు జాగర్లమూడి యలమందరావు, వైసిపి మండల కన్వీనర్ స్వయంపు హనుమంతరావు, వైఎస్ఆర్ జిల్లా ప్రచారకమిటీ అధ్యక్షులు జంపాని రవిబాబు, యర్ర గోపాలరెడ్డి, జంపాని రాజ పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - రేపల్లె

ఎన్నికల ముందైనా పట్టణంలో పేదల సమస్యలు పరిష్కారించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ కమిటీ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం లో సిపిఎంగా తాము గుర్తించిన పలు సమస్యలను మున్సిపల్ అధికారుల దృష్టికి అనేక సందర్భాల్లో వినతి పత్రాల రూపంలో తెలిపినట్లు చెప్పారు. ఆయా సందర్భాల్లో ప్రజల సమస్యల పరిష్కారం చేస్తామని అధికారులు చెప్పినప్పటికీ నేటికీ పరిష్కారం కాలేదని అన్నారు. ఈ సమస్యలు పరిష్కారం కోసం ప్రజల వద్దకు వెళ్లాలని స్థానికంగా ప్రజలను కలుపుకొని పోరాటాలు నిర్వహించాలని నిర్ణయం చేసినట్లు తెలిపారు. పట్టణంలో జగనన్న కాలనీలో మంచినీళ్ల సమస్య రాకుండా వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయాలని కోరారు. గతం నుంచి అడుగుతున్న నేపథ్యంలో నిధులు కేటాయింపు చేశామని, టెండర్లు పిలవటమే ఆలస్యమని చెప్పిన అధికారులు ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదని అన్నారు. గత 4ఏళ్ల నుండి టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి ఇస్తారని పేదలు ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. కనీసం చివర్లో అయినా మిగిలిన పని చేస్తారేమో అనుకుంటే కనీసం

సమావేశంలో సిపిఎం కార్యదర్శి మణిలాల్

ఒక్క ఇటుక కూడా పెట్టకపోవడం సిగ్గుచేటని అన్నారు. పట్టణంలో కొన్ని ఏరియాల్లో పేదలు నివాసం ఉంటున్న చోట డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణాలు చేపట్టాల్సినప్పటికీ చేయలేదని అన్నారు. దీంతో పేదలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజల ఆరోగ్యం దెబ్బతినేలా దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయని అన్నారు. దోమలను అదుపు చేసే చర్యలు తీసుకోకవటంలో విఫలం అవుతున్నారని అన్నారు. పట్టణ సమస్యలపై స్థానికంగా ప్రజలతో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కెవి లక్ష్మణరావు, కె ఆశీర్వాదం, డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - చీరాల

పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఈనెల 7న బాపట్లలో నిర్వహిస్తున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ ఇన్చార్జి దేవరపల్లి రంగారావు కోరారు. పట్టణంలోని స్థానిక గడియారం సెంటర్లో కాంగ్రెస్ కార్యాలయాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. చీరాల బైపాస్ నుండి వేలాది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఘనంగా స్వాగతం పలికి బాపట్ల అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్ళనున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్‌ను

కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభించిన దేవరపల్లి రంగా

అధికారానికి తీసుకొచ్చి రాహుల్ గాంధీ ప్రధాని, షర్మిలను ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. దేశాన్ని, రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే వీరిద్దరిని గెలిపించుకోవాలని కోరారు.

జనాభా దామాషా ప్రకారం

సీట్లు కేటాయించాలి

దామచర్ల జనార్థన్‌ను కోరిన కొమ్ము సుజన్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రెండు సీట్లు కేటాయించాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావును మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ కోరారు. ఈ మేరకు దామచర్ల జనార్ధన్‌రావును కలసి విషయాలను వివరించారు. ప్రకాశం జిల్లాలో మాలల కంటే మాదిగలు జనాభా ఎక్కువని, 2011 ప్రభుత్వ జనాభా లెక్కల ప్రకారం ఒక లక్ష 67 వేల మంది మాదిగలు ఎక్కువుగా ఉన్నారన్నారు. కేవలం మాదిగలను కేవలం ఓటర్ల గానే చూస్తున్నారని నాయకత్వం వైపు తీసుకెళ్లడం లేదని తెలిపారు. ప్రకాశం జిల్లాలో మూడు ఎస్‌సి రిజర్వ్‌డ్ స్థానాలు ఉంటే, సంతనూతలపాడు, కొండపి మాలలకు కేటాయించారని, ఇక గెలవలేని యర్రగొండ పాలెం స్థానాన్ని మాదిగలకు కేటాయించడం వెనక పెద్ద కుట్ర ఉందన్నారు. రాబోయే ప్రభుత్వంలో జిల్లాలో మాదిగలకు స్థానం లేకుండా చేస్తున్నారని, ఆయన వివరాలతో సహా జనార్ధన్‌కు చూపించారు. గతంలో సంతనూతలపాడుకు మాదిగలలో పాలపర్తి డేవిడ్‌రాజు నిలబడితే గెలిపించామని, ఆది మూలపు సురేష్ నిలబడితే గెలిపించామన్నారు. సంతనూతలపాడు టికెట్‌ను మాదిగలకు కేటాయించడం లేదని ఆయన ప్రశ్నించారు. జిల్లాలో తప్పనిసరిగా జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రెండు సీట్లు కేటాయించాలని, సంతనూతలపాడు, కొండపి రెండు నియోజకవర్గాల్లో ఒక మాదిగకు అవకాశం కల్పించాలన్నారు. దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో మాదిగలకు సముచిత స్థానం కల్పిస్తామని, తప్పనిసరిగా రాష్ట్ర నాయకత్వంతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు కుమార్, జయకుమార్, అభిషేక్, శేఖర్, విజయరాజు, యోహాను పాల్గొన్నారు.

దామచర్లతో మాట్లాడుతున్న కొమ్ము సుజన్

కరాటే పోటీల్లో

గోల్డ్‌మెడల్ విజేతలకు సత్కారం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఈ నెల నాలుగున బాపట్లలో జరిగిన ఇంటర్ స్టేట్ ఇన్విటేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో.. సీకో కాయ్ కరాటే ఇంటర్నేషనల్, ఏపి విద్యార్థులు ఓవరాల్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచారు. జిల్లా సంఘ కార్యదర్శి నల్లూరి మోహన్‌రావు నేతృత్వంలో 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. దీనిలో ఒంగోలుకి చెందిన శ్రీప్రతిభ, గురుదత్త విద్యార్థులు మరియు జిల్లా అసోసియేషన్ విద్యార్థులు ఆరుగురు గోల్డ్‌మెడల్స్, నలుగురు సిల్వర్ మెడల్స్, ఇద్దరు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ కాలేజీలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు విజేతలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు డాక్టర్ గుండవరపు రాఘవరావు, ఉపాధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, నల్లూరి జయప్రకాష్, నారాయణ, డాక్టర్ మొగిలి దేవ, కరాటే కోచ్‌లు వేంకటేశ్వర్లు, విజయలక్ష్మి, రామకష్ణ, యశ్వంత్ పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న నల్లూరి వెంకటేశ్వర్లు

పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ తనిఖీ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం ఒంగోలు డీఎస్పీ ఎం.కిషోర్‌బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టారీత్యా చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ఏర్పాటు చేయడంలో తమ వంతు సహకారం ఇస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓట్లు వినియోగించుకోవాలన్నారు. ఎటువంటి ఘర్షణలకూ పాల్పడవద్దని హెచ్చరించారు. త్వరలో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై బ్రహ్మనాయుడు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బందితో మాట్లాడుతున్న డీఎస్పీ

అనిల్‌కు మంత్రి నాగార్జున పరామర్శ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

వైఎస్‌ఆర్‌సిపి సోషల్ మీడియాలో పనిచేస్తున్న అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన స్వర్ణఅనిల్ రోడ్డు ప్రమాదంలో గాయాలపాలవడంతో ఇంటి వద్ద చికిత్స పొందుతున్నారు మంగళవారం మంత్రి మేరుగు నాగార్జున పరామర్శించి.. ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మారెళ్ళ బంగారుబాబు, ఇనగంటి పిచ్చిరెడ్డి, నలమలపు కష్ణారెడ్డి, కంచర్ల సుధాకర్, కె.శ్రీను, కోటయ్య పాల్గొన్నారు.

డ్వాక్రా గ్రూపుల్లో

రూ.100 కోట్ల కుంభకోణం.!

- మెప్మా రుణాల కుంభకోణ పాపం వైసిపిదే..
- అవినీతి అక్రమాలపై సిట్ వేసే దమ్ముందా.?
- ఎమ్మెల్యే బాలినేనికి టిడిపి నేతల సూటి ప్రశ్న

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డ్వాక్రా గ్రూపుల్లో రూ.100 కోట్ల కుంభకోణం.. డ్వాక్రా సంఘాలలోని మహిళలకు తెలియకుండా మెప్మాలో అక్రమంగా రుణాలు పొందిన పాపం వైసిపిదేనని, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి సన్నిహితులు, అనుచరులు ఈ కుంభకోణంలో ఉన్నారని టిడిపి జిల్లా నాయకులు ఆరోపించారు. స్థానిక టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో టిడిపి జిల్లా నాయకులు ఎద్దు శశికాంత్ భూషణ్ మాట్లాడారు. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి హయాంలో కుంభకోణాల పర్వం నడుస్తుందని, గతంలో లెటర్ హెడ్ కుంభకోణంలో బాధ్యులపై చర్యలు లేవన్నారు. నెల్లూరు-చెన్నై మధ్యలో నగదు పట్టుకున్న నగదు, అందులోని బాధ్యులపై ఎలాంటి చర్యలూ లేవన్నారు. ఒంగోలు నగరంలో భూకబ్జాలు, స్థలాల కుంభకోణంపై సిట్ వేసినా నిందితులపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. నేడు మెప్మా పరిధిలో అక్రమంగా పొందిన రుణాల కుంభకోణం వెలుగుచూసిందన్నారు. ఒంగోలు నగరంలో 4600 డ్వాక్రా సంఘాలు ఉన్నాయన్నారు. వారిలో కొంత మంది మహిళలకు తెలియకుండా మెప్మా అధికారులు, ఆర్‌పిల ద్వారా వివిధ బ్యాంకులలో వైసిపి నాయకులు, కొందరు కార్పొరేటర్లు, వారి భర్తలు అక్రమంగా సుమారు రూ.50 కోట్ల రుణాలు పొందారన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు కాని 18 డ్వాక్రా సంఘాలు హెచ్‌డిఎఫ్‌ఎస్‌సి బ్యాంకు నుంచి కోట్లాది రూపాయలు రుణాలు పొందాయన్నారు. ఈ విషయమై బ్యాంకు అధికారులు మెప్మా పీడీ రవికుమార్‌కి లేఖ రాశారని, ఆయన వీటి వివరాలు తెలుసుకోవాలని సిఎంఎం కొండయ్య లేఖ రాసి.. ఆన్‌లైన్ చేయకుండా డ్వాక్రా సంఘాలకు రుణాలు ఎలా ఇచ్చారు.? రుణాల రికవరీని థర్డ్ పార్టీ వ్యక్తులు ఎందుకు చేస్తున్నారు? అని ప్రశ్నించారన్నారు. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర నుంచి 12 సంఘాలు రుణాలు పొందాయన్నారు. మెప్మా అధికారులు, వైసిపికి అనుకూలంగా ఉన్న ఆర్‌పిల సాయంతో వైసిపి నాయకులు అక్రమంగా రుణాలు పొందారన్నారు. వీరంతా ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సన్నిహితులు, అనుచరులేనని శశికాంత్ భూషణ్ ఆరోపించారు. ఈ విషయాలు ఎమ్మెల్యే బాలినేనికి తెలియకుండా జరిగాయా? అని ఆయన ప్రశ్నించారు. మెప్మాలో జరిగిన రుణాల కుంభకోణంపై ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సిట్‌తో విచారణ జరిపించి అక్రమాలకు పాల్పడిన మెప్మా అధికారులు, ఆర్‌పిలు, వైసిపి నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో టిడిపి నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, ఎద్దు శశికాంత్ భూషణ్, బండారు మదన్, షేక్ కఫిల్ బాషా, పి వెంకటేశ్వరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అందరూ అండగా ఉండాలి..

- వైసీపీతోనే రాష్ట్ర ప్రగతి - ఇంటింటి ప్రచారంలో 'బూచేపల్లి'

ప్రజాశక్తి-దర్శి

వైసీపీతోనే రాష్ట్ర ప్రగతి జరుగుతుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. సంక్షేమ పథకాలు పొందిన వారందరూ అండగా ఉండాలని కోరారు. మంగళవారం దర్శిలోని కొత్తపాలెం రెండో వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, సతీమణి నందిని, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచార రథంపై వెంకాయమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి జరిగిందని, ప్రతి ఇంటికీ ఏదొక పథకం అందుతుందని, అర్హులైన వారందరూ పథకాలు పొందారని అన్నారు. దర్శిలో తమను గెలిపిస్తే ప్రజలందరికీ అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ఇన్‌ఛార్జి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానన్నారు. తన హయాంలో, తన తండ్రి హయాంలో అనేక సేవా కార్యక్రమాలతో పాటు అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేశామని చెప్పారు. తనను మరలా గెలిపిస్తే దర్శిని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఇంటింటి వద్ద బూచేపల్లికి పూలతో స్వాగతం పలికారు. గజ మాలతో సన్మానించారు. మేళతాళాలతో కొత్తపాలెంలో ఇంటింటికి తిరిగారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, మాజీ సర్పంచ్‌లు చంద్రగిరి గురవారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరక్టర్ డాక్టర్ ఎస్‌ఎం భాషా, నాయకులు కేవీ రెడ్డి, సద్ది పుల్లారెడ్డి, మధు, నారాయణరకెడ్డి, శ్రీనివాసరెడ్డి, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ప్రచారంలో బూచేపల్లి కుటుంబం

ప్రచార రథంపై మాట్లాడుతున్న బూచేపల్లి

కురిచేడు: కురిచేడులో మంగళవారం సాయంత్రం బూచేపల్లి శివప్రసాదరెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మ ప్రచారం చేశారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ నుండి రూ.15 లక్షలకు పైగా నిధులతో చేపట్టిన ముస్లిం శ్మశానవాటిక పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి నుసుం వెంకటనాగిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ యన్నాబత్తుల సుబ్బయ్య, ఏ.యం.సి. వైస్ చైర్మన్ కండె గంగయ్య, మండల సచివాలయ కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరక్టర్ యస్.యం.బాషా, మేరువ పిచ్చిరెడ్డి, కురిచేడు సర్పంచ్ కేశనపల్లి క్రిష్ణయ్య గోగులమూడి లింగారెడ్డి పాల్గొన్నారు.

యంత్ర పరికరాలపై రైతులకు శిక్షణ

ప్రజాశక్తి - బాపట్ల

వ్యవసాయానికి కూలీల కొరతను అధిగమించి మారుతున్న వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికత పరిజ్ఞానాన్ని అన్నదాతలు అందిపుచ్చుకొని సేద్యంలో యంత్ర పరికరాల వినియోగం పట్ల అవగాహన కల్పించుకోవాలని వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేటెడ్ డీన్ డిడి స్మిత్ అన్నారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి సౌజన్యంతో స్థానిక వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల్లో రెండ్రోజుల పాటు నిర్వహించే రైతుల శిక్షణను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఎస్సీ సబ్ ప్లాన్ 2023 -24 ట్రాక్టర్ల ఉపయోగం, వ్యవసాయ యంత్ర పరికరాల మరమ్మత్తుల నిర్వహణపై నైపుణ్యాభివృద్ధి, శిక్షణ ప్రారంభంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగంలో వినూత్నమైన మార్పులతో అధిక ఆహార ఉత్పత్తుల సాధనకు కర్షకులు పరిశోధన ఫలితాలను అవలంబిస్తున్నారని అన్నారు. అందులో భాగంగా వ్యవసాయంలో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులతో లాభాల సాధనకు

మాట్లాడుతున్న అసోసియేట్ డీన్ స్మిత్

యంత్ర పరికరాలను వినియోగించి వాటి ద్వారా వ్యవసాయంలో దిగుబడులు రెట్టింపు సాధించేందుకు విశేష కృషి జరుగుతోందని అన్నారు. యంత్రాల వినియోగంలో తలెత్తే సమస్యలు, మరమ్మత్తులకు సాంకేతిక నిపుణుల కోసం ఎదురు చూడాల్సిన అవసరం లేకుండా స్థానికంగా ఔత్సాహికులైన రైతులకు శిక్షణ ఇచ్చి వ్యవసాయంలో ఖర్చులు గణనీయంగా తగ్గించే దిశగా కృషి జరుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల యువ రైతులు ముందుకొచ్చి యంత్ర పరికరాల వినియోగంతో సామూహిక వ్యవసాయ పద్ధతులను పాటించాలని అన్నారు. నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా వ్యవసాయ రంగాన్ని మరింత విస్తృత పర్చేందుకు ఔత్సాహికులైన యువ రైతులు ముందుకు రావాలని అన్నారు. విత్తు నాటింది మొదలు పంట చేతికొచ్చే వరకు పైరుపై సస్య రక్షణ, నీటి యాజమాన్యం, చెడపీడల నివారణ, ఎరువుల యాజమాన్యం వంటి అవసరాలకు యంత్ర పరికరాలను వినియోగించి తక్కువ ఖర్చుతో వ్యవసాయ కంగా మార్చాలని అన్నారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా ఆహార ఉత్పత్తుల సాధనకు కృషి జరగాలని అన్నారు. అందుకోసం వివిధ ప్రైవేట్ సంస్థలు యంత్ర పరికరాలను రైతులకు అందుబాటులోకి తెస్తున్నాయని అన్నారు. అందులో భాగంగా జాన్ డీర్ ట్రాక్టర్ల తయారీ సంస్థ రైతులకు శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని అన్నారు. కార్యక్రమంలో ఆహార విజ్ఞాన కళాశాల అసోసియేట్ డీన్ వై రాధ, బి జాన్‌వెస్లీ, కెవిఎస్ వీరారెడ్డి, జాన్ సంస్థ ప్రతినిధి పి ప్రసాద్, ఎంపీఈఓ రాజేష్ పాల్గొన్నారు.

నూరుశాతం పన్నులు వసూలు చేయాలి

ఎంపిడిఒ కె మ్యాత్యుబాబు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని 21 పంచాయతీల్లో మార్చి నెల చివరికి నూరు శాతం పన్ను వసూలు చేయాలని ఎంపీడీఓ కె మ్యాత్యుబాబు కోరారు. గ్రామాల్లో శానిటేషన్‌ను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఎలాంటి రోగాలు లేకుండా కాపాడే బాధ్యత అధికారులదేనని అన్నారు. మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ తేళ్ళ నాగమ్మ అధ్యక్షతన మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మ్యాత్యుబాబు మాట్లాడుతూ అధికారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకుంటూ గ్రామాల్లో అన్ని రకాల సేవలు అందించాలని కోరారు. పన్నులు సకాలంలో వసూలు చేయాలని అన్నారు. తద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు విరివిగా చేసుకోవచ్చని అన్నారు. పన్నులు వసూలు కాకపోతే అభివృద్ధి పనులు కుంటు పడతాయని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు కూడా పంచాయతీలు సక్రమంగా వినియోగించుకోవాలని చెప్పారు. ఈఓఆర్‌డి బి రాంబాబు మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులను రాబోయే కాలంలో చాలా జాగ్రత్తగా వాడుకోవాలని అన్నారు. ఎప్పటిలాగా పాలకవర్గం ఇష్టం వచ్చినట్లు పనులు చేయడానికి లేదని అన్నారు. ముందుగా ఆ నిధుల కోసం కొన్ని పనులను కేటాయించాలని చెప్పారు. ఆర్డబ్ల్యూఎస్ ఎఈ అంగిరేకుల శివయ్య మాట్లాడుతూ జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి నీటిని అందించేందుకు కృషి

మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ తేలనాగమ్మ

చేస్తున్నామని అన్నారు. ఈ ఏడాది చివరికి ప్రతి ఇంటికి కుళాయి నీళ్లు అందిస్తామని అన్నారు. పంచాయతీరాజ్ ఎఈ ఎన్‌విఎస్ రామ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లు నిర్మించామని అన్నారు. ఇందులో కొన్నిటికి ఇంకా బిల్లులు రావాల్సి ఉందని అన్నారు. అయితే వీటిని త్వరగా పూర్తి చేసుకునేందుకు, ప్రారంభించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. బిల్లులు కూడా ఎవరివి ఆగకుండా వస్తాయని అన్నారు. ఐసిడిఎస్ కోరిశపాడు ప్రాజెక్టు సిడిపిఓ కృష్ణకుమారి మాట్లాడుతూ 45రోజులుగా కోర్కెల సాధన కోసం నిరవధిక సమ్మె చేసిన అంగన్‌వాడీలు ఇప్పుడు అందరూ కేంద్రాలకు హాజరవుతున్నారని, కేంద్రాలన్నీ బాగా జరుగుతున్నాయని అన్నారు. నాడు, నేడు పేస్ -2 క్రింద అంగన్‌వాడీ కేంద్రాల్లో రిపేరు జరిగే వాటికి బ్యాంక్ అకౌంలును ప్రారంభిస్తున్నామని అన్నారు. త్వరలోనే వాటికి బిల్లులు పడతాయని చెప్పారు. అయితే ఈ మండల సమావేశానికి చాలామంది అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు గైర్హాజరు అయ్యారు.

వినతి పత్రం అందజేస్తున్న ఆశా కార్యకర్తలు

8న చలో విజయవాడ

ప్రజాశక్తి - రేపల్లె

ఎపి ఆశావర్కర్స్ యూనియన్ (సిఐటియు)గా ఈనెల 8న విజయవాడ ధర్నాచౌక్లో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ధర్నాలో ఆశావర్కర్స్ అందరూ పాల్గొని జయప్రదంచేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ కోరారు. ధర్నాను తెలియజేస్తూ అర్బన్ హెల్త్ సెంటర్స్‌లో డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాలను మంగళవారం అందజేశారు. ఆశావర్కర్స్ కనీస వేతనం చెల్లించాలని కోరారు. ప్రభుత్వ శెలవులు, మెడికల్ లీవ్, వేతనంతో కూడిన మెటర్నిటీ లీవ్ అమలు చెయ్యాలని కోరారు. నాణ్యమైన సెల్ ఫోన్లు, రికార్డ్స్ ప్రభుత్వమే ఇవ్వాలని, రూ.10లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 62ఏళ్ల రిటైర్మెంట్ జిఓని వర్తింపచెయ్యాలని అన్నారు. రిటైర్మెంటైన వారు, మరణించిన కుటుంబాల్లో అర్హులైన వారిని ఆశాలుగా తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోవిడ్ కాలంలో (2020 మార్చి నుండి) మరణించిన వారికి రూ.10లక్షలు ఎక్స్ గ్రేషియో ఇవ్వాలని, రూరల్‌లో 1000- 1200, పట్టణాలు 2000-2500 జనాభాకు ఒకరిని నియమించి, ఖాళీ పోస్టులు భర్తీచేయాలని అన్నారు. నియామకాలు ప్రభుత్వం రాజకీయం జోక్యం లేకుండా వర్తింపజేయాలని అన్నారు. ఆశాలకు ఎఎన్‌ఎం ట్రైనింగ్ ఇవ్వాలని అన్నారు. ఎఎన్‌ఎం, జిఎన్‌ఎం ట్రైనింగ్ పొందిన ఆశావర్కర్స్ ఎఎన్‌ఎం, హెల్త్ సెక్రటరీల, స్టాఫ్ నర్స్, నియామకాల్లో ఆశాలకు వెయిటేజ్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు.

గణేష్ సమక్షంలో వైసీపీలో చేరిన ప్రజ్ఞం గ్రామస్తులు

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - చెరుకుపల్లి

సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలందరూ ఆకర్షితులవుతున్నారని వైసిపి ఇన్చార్జి డాక్టర్ గణేష్ అన్నారు. నిజాంపట్నం మండలంలోని ప్రజ్ఞం గ్రామ పంచాయతీలోని కేసన వారిపాలెం గ్రామానికి చెందిన 20కుటుంబాలు వైసిపిలో మంగళవారం చేరారు. గుల్లపల్లిలోని డాక్టర్ ఈవూరి గణేష్ కార్యాలయంలో వీరందరికీ వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే రోజుల్లో కూడా సంక్షేమ పథకాలు మరింత విస్తృతంగా ప్రజల్లోకి వెళ్తాయని అన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేర్చినట్లు చెప్పారు. పొందిన లబ్దిని చెప్పాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారందరూ డాక్టర్ గణేష్‌ను కలిసి అభినందించారు.

రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - చీరాల

మెరుగైన వైద్య సేవలనుస్తూ ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో ప్రసిద్ధిగాంచిన ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో చీరాల నగర్ (పాత చీరాల) గ్రామ సచివాలయం నందు ఉచిత వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. గుండె, కిడ్నీ, పేషంట్లకు తగు జాగ్రత్తలు చెప్పారు. 260మందికి వైద్యం అందించగా 50మందికి ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ, ఈహెచ్ఎస్ కార్డుల ద్వారా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తామని హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫీ తెలిపారు. శిభిరంలో డాక్టర్ రామాంజనేయులు, ఆప్తమాలజిస్ట్ సునీల్, పంచాయతీ, కిమ్స్ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

సొసైటీలకు కొత్త పాలకవర్గాలు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని మూడు పిఎసిఎస్ సొసైటీలకు కొత్త పాలకవర్గాల నియమిస్తూ మంగళవారం ఆదేశాలు జారీ అయ్యాయి. పాత పాలక వర్గాలకు గత నెల 31తో గడువు ముగియడంతో కొత్త పాలకవర్గాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మండలంలో ఎనిమిది సొసైటీలు ఉండగా, మూడు సొసైటీలకు కొత్త పాలకవర్గాలు, ఒక సొసైటీకి సీనియర్ ఇన్స్‌పెక్టర్‌ను స్పెషల్ ఆఫీసర్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. నూజిలపల్లి సొసైటీకి చైర్ పర్సన్‌గా ధూళిపాళ్ల హరిబాబు, సభ్యులుగా మద్దినేని చలపతిరావు, విప్పర్ల రామారావును, జనకవరం పిఎసిఎస్‌కు తలపనేని సుధాకర్ చైర్పర్సన్‌గా, కట్టా నాగేశ్వరరావు, బొల్లా పోలయ్య సభ్యులుగా, జాగర్లమూడి వారిపాలెం సొసైటీకి చైర్ పర్సన్‌గా జాగర్లమూడి వెంకటరత్నమ్మ, సభ్యులుగా పూసల హనుమంతరావు, బండి ఓబుల్‌రెడ్డి నియమితులు అయ్యారు. కోటపాడు సొసైటీకి పాత పాలకవర్గాన్ని రద్దు చేస్తూ స్పెషల్ ఆఫీసర్‌గా సీనియర్ ఇన్స్‌పెక్టర్ మారుతి బాబును నియమించినట్లు తెలిసింది.

టిడిపిలో చేరిన వారితో వేగేశన నరేంద్ర వర్మ

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపిలోకి చేరికలు పెరిగాయి. తాజాగా మండలంలోని పడమర బాపట్ల పంచాయతీలోని నాగేంద్రపురం గ్రామానికి చెందిన 41మంది వైసిపి కార్యకర్తలు టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ సమక్షంలో టిడిపిలో మంగళవారం చేరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కావూరి శ్రీనివాసరెడ్డి, ముక్కాముల సాంబశివరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

లోక్ సభ సీటు మాదిగలకు కేటాయించాలి

ప్రజాశక్తి - బాపట్ల

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బాపట్ల లోక్ సభస్థానాన్ని ప్రధాన రాజకీయ పార్టీలు మాదిగ సామాజిక వర్గం అభ్యర్థులకే కేటాయించాలని మహాజన సోషలిస్ట్ పార్టీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక కాసా భవనంలో మంగళవారం జరిగిన సమావేశంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు బుడంగుంట్ల లక్ష్మీ నరసయ్య మాట్లాడారు. రాష్ట్రంలో ఎస్సీ రిజర్వుడు పార్లమెంట్ నాలుగు స్థానాల్లో రెండు మాదిగలకు కేటాయించి, మాదిగల రాజకీయ చైతన్యానికి, అభ్యున్నతికి తోడ్పడాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుడ్డు వందనం మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బాపట్ల పార్లమెంట్ స్థానాన్ని మాదిగలకు కేటాయించాలని కోరారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ పట్టణ కన్వీనరు తాళ్లూరు రాజేష్, మల్లవరపు గాంధీ, కటికల అబ్రహం, ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షులు జనరాజుపల్లి సుబ్బారావు, తగరపు రవి, కుమ్మరిగుంట దాసు పాల్గొన్నారు.

పొలంలో దగ్ధమైన వరికుప్ప

వరికుప్ప దగ్ధం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పల్లికోన గ్రామ పరిధిలో గల పంట పొలాల్లో వరి కుప్పకు నిప్పంటించి దగ్ధం చేశారు. నగరం మండలం కొలగాని వారిపాలెం గ్రామానికి చెందిన కొండపల్లి సుబ్బారావు అనే వ్యక్తికి చెందిన సుమారు 1.25 ఎకరాల వరికుప్ప మంగళవారం దగ్ధమైంది. ప్రస్తుతం మాగాణి భూముల్లో మినుము, పెసర పంట సాగై ఉండగా ఎలాంటి ప్రమాదానికి గురయ్యే పరిస్థితులు లేవు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కావాలని నిప్పంటించినట్లుగా బాధితుడు ఆరోపించారు. ఈ మేరకు పోలీసులకు సమాచారం ఇవ్వగా పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలి

ప్రజాశక్తి - బాపట్ల

జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందుతూ ప్రయాణ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో బాపట్ల రైల్వే స్టేషన్లో జన శతాబ్ది, జిటి, పద్మావతి, తదితర ఎక్స్ప్రెస్ రైళ్ల హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని యువ మోర్చా అధ్యక్షుడు నాళం నరేష్, అధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్ రైల్వే అధికారులకు వినతి పత్రం అందజేశారు.

తాగునీటి సమస్యపై స్పందించని పాలకులు

● ఇప్పుడే ఇలా ఉంటే వేసవిలో పరిస్థితి ఏంటి? ● చెరువును పరిశీలించిన టిడిపి ఇన్‌ఛార్జి నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలో తాగునీటి సమస్యపై పాలకులు స్పందించడం లేదని టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ ఆరోపించారు. టిడిపి నాయకులతో కలిసి పట్టణానికి తాగునీరు అందించే చెరువును ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి ప్రారంభానికి ముందే పట్టణంలో త్రాగు నీటి కష్టాలు మొదలయ్యాయని అన్నారు. దీనిపై ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన పాలకులు పట్టించుకోవడం లేదని అన్నారు. పట్టణ జనాభా లక్షకు చెరువు కానుంది. మంచినీటి చెరువు ఒక్కటే వుంది. పేరుకేమో జిల్లా తెచ్చామని గొప్పలు చెబుతున్న నాయకులు ఇప్పటి వరకు రెండో మంచినీటి చెరువును ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారని ప్రశ్నించారు. చెరువుకు నీరుతోడే మోటార్లు చెడిపోవడంతో గత రెండు నెలలుగా చెరువుకు నీరు నింపకపోవడంతో చెరువులోనీరు అడుగంటిన పరిస్థితి ఏర్పడింది. దీంతో నీటి కష్టాలు మొదలు అయ్యాయని అన్నారు. 100 హెచ్‌పి మోటారు వుంది. అయితే 80హెచ్‌పి మోటార్ మాత్రమే పనిచేస్తోందని అన్నారు. మరో రెండు మోటార్లు ఇంకా పనిచేయడం లేదు. పాలకులు పట్టించుకోకపోవడం వల్లే ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు వచ్చాయని అన్నారు. అధికారులు స్పందించి నీటితో చెరువును నింపే ఏర్పాట్లు చేయాలని కోరారు. ఆయన వెంట టిడిపి నాయకులు తాత జయప్రకాష్ నారాయణ, తోట నారాయణ, గొలపల శ్రీనివాస రావు, విన్నకోట విరయ్య నాయుడు, పసుమర్తి యలమంద, బొడ్డు గోవింద్, దార అశోక్, యవల శ్రీనివాసరావు, చావ సోమయ్య, మస్తానవలి, ఏసోబు, ఖాన్, రాఘవేంద్ర, చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రి , సోమశేఖర్, జీవన్ పాల్గొన్నారు.

చెరువును పరిశీలిస్తున్న టిడిపి ఇన్‌ఛార్జి నరేంద్ర వర్మ

సమీక్ష సమావేశంలో వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు

సమిష్టి కృషితో వైసిపిని గెలిపిద్దాం

ప్రజాశక్తి - చీరాల

నియోజకవర్గంలో వైసిపి గెలుపుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కలిసి కృషి చేయాలని వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు కోరారు. నియోజకవర్గంలోని వైసిపి నాయకులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ల గవిని శ్రీనివాసరావు, మల్లి వైష్ణవి, ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్లు బొనిగల జైసన్‌బాబు, రామసుబ్బులు, వైసిపి పట్టణ అధ్యక్షులు కొండ్రు బాబ్జి, గుంటూరు మాధవరావు, వైసిపి మండల అధ్యక్షులు ఆసాది అంకాళరెడ్డి, వేటపాలెం అధ్యక్షులు బొద్దు సుబ్బారావు పాల్గొన్నారు.

కొండయ్యను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

టిడిపి జెండా ఎగురవేయాలి

ప్రజాశక్తి - చీరాల

రాష్ట్రానికి మంచి రోజులు రావాలన్నా, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరాలన్నా టిడిపి అధికారంలోకి రావాలని టిడిపి ఇన్చార్జి ఎంఎం కొండయ్య అన్నారు. జయహో బిసి సభకు ఆయన హాజరయ్యారు. టిడిపితోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి చంద్రబాబును సిఎం చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. వైసిపి పాలనలో టిడిపి నాయకులు, కార్యకర్తలపై దాడులు పెరిగిపోయాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వైసిపికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - వేమూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ స్కిల్ హబ్‌లో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఉచితంగా రెండు నెలలపాటు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు స్కిల్ డెవలప్మెంట్ జిల్లా అధికారి ఇ తమ్మాజీరావు తెలిపారు. ఇంటర్మీడియట్, ఐటిఐ, డిగ్రీ చదివిన నిరుద్యోగ యువతీ, యువకులు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు, 18ఏళ్లు నిండిన స్త్రీలు కుట్టు మిషన్ల కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం ఉపాధి అవకాశాలు మెరుగు పర్చుకోవచ్చనని సూచించారు. వివరాలకు 89788 86348, 90323 84374కు సంప్రదించాలని కోరారు.

రహదారి నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - వేటపాలెం

రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించడంతోపాటు వేగ నియంత్రణలో ఉండాలని ఆర్‌టిఒ ఆర్ సురేష్, ఎంవిఐ బి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల్లో రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహనా సదస్సు మంగళవారం నిర్వహించారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ వాహన దారులు సీటుబెల్ట్ ధరించాలని అన్నారు. రోడ్డు భద్రత, ట్రాఫిక నియమాలు, రోడ్ సేఫ్టీ నియామాలు వివరంగా తెలిపారు. విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలు సక్రమంగా పాటించాలని, సిగ్నల్‌ను పాటించాలని, మద్యం తాగి, సెల్ ఫోనులో మాట్లాడుతూ వాహనాలను నడపరాదని చెప్పారు. అతివేగంగా వాహనాలను నడపరాదని అన్నారు. నియమాలను పాటించకుండా వాహనాలను ఓవర్ టేక్ చేయరాదని చెప్పారు. పాదచారులు జీబ్రా క్రాసింగ్ లైన్ల మీదుగా మాత్రమే రోడ్డు దాటాలని తెలిపారు. పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణించరాదని తెలిపారు. డాక్టర్ ఎ నరేంద్ర మాట్లాడుతూ ప్రమాదం జరిగిన మొదటి గంటలోగా క్షతగాత్రులను ఆసుపత్రిలో చేర్పించాలని అన్నారు. ప్రాణాపాయం నుండి రక్షించవచ్చని అన్నారు. ఆ గంట సమయం గోల్డెన్ అవర్ అన్నారు. సదస్సులో కళాశాల సెక్రటరీ వనమ రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు, మోటారు వాహన సహాయ అధికారి బి కిషోర్‌బాబు, డాక్టర్ ఎ నరేంద్ర, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వేణుగోపాలరావు, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ డి జ్యోతి స్వరూప్ పాల్గొన్నారు.

సదస్సులో ఆర్‌టిఒ ఆర్ సురేష్

రజకులను ఎస్‌సి జాబితాలో చేర్చాలి

బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి నాగమల్లేశ్వరరావు

ప్రజాశక్తి- మార్టూరు రూరల్

షెడ్యూల్ కులాల జాబితాలో ఉన్న రజకులను రాష్ట్ర విభజనలో ఏ ప్రతిపాదికన బీసీల్లో చేర్చారో చెప్పాలని నేషనల్ దోబీసంఘ్ జాతీయ అధ్యక్షుడు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు డిమాండ్ చేశారు. రజకులను ఎస్సీల్లో చేర్చాలని కోరుతూ తిరుపతి నుండి విజయవాడకు రజకుల సమస్యలే ప్రధాన ఎజెండాగా చేపట్టిన మహా పాదయాత్ర మంగళవారం మార్టూరుకు చేరుకుంది. బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద బీసీ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, పర్చూరు నియోజకవర్గ అధ్యక్షుడు బంకా మాధవరావు పాదయాత్ర బృందానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మార్టూరులో రవి కుమార్ విలేకరులతో మాట్లాడారు. 1950లో కేంద్ర ప్రభుత్వం గెజిట్‌లో ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంగా ఉన్నప్పుడు రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నరని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడక మునుపు షెడ్యూల్ కులాల జాబితాలో ఉన్న రజకులను రాష్ట్ర విభజనలో ఏ ప్రతి పాదికన బీసీల్లో చేర్చారో ప్రభుత్వ పెద్దలు చెప్పాలని డిమాండ్ చేశారు. రజకులు సామాజిక, ఆర్థికంగా వెనుక బడి ఉన్నారని అన్నారు. ప్రభుత్వం తమను ఎస్సీ జాబితా లో చేర్చాలని కోరారు. రిజర్వేషన్ ఫలాలు విద్య, ఆర్థిక సామాజిక ఎదుగుదలకు దోహదపడితేనే రజకులు ఉనికి చాటుకోగలరని అన్నారు. రజకుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించడంతోపాటు ఎస్సీ రిజర్వేషన్ అమలు చేస్తేనే రాష్ట్రంలో సుమారు 30లక్షల మంది రజకులకు సముచిత స్థానం దక్కుతుందని అన్నారు. 50ఏళ్ళ దాటిన రజక వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలని, రజక మహిళలకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, చెరువులు, దోబీఘాట్లపై సంపూర్ణ హక్కులు రజకులకే కల్పించాలని కోరారు. రజకులకున్న అన్ని జీఓలు 100 శాతం అమలు చేయాలని కోరారు. 2024లో జరిగే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఎలక్షన్ మేనిఫెస్టోలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే అంశాన్ని పొందుపరచా లని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు ఫణిధం శ్రీనివాసరావు, చేబ్రోలు రవిచంద్ర, సిద్ది ఆత్మలింగాచారి, వీరమల్లు చంద్రమౌళి, ఉలిచి శ్రీనివాసరావు, రజక నేతలు పోలూరు సింగయ్య, అద్దేటి అనిల్ కుమార్, పాపారావు, ముక్తిపాటి సాయిబాబా, వాడాలా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

'సర్కార్ ఎక్స్‌ప్రెస్'లో మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - చీరాల

రైలులో అక్రమ మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని రైల్వే పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. జిఆర్‌పి ఎస్ఐ కొండయ్య రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాలతో తన సిబ్బందితో కలిసి రైళ్లలో తనిఖీలు చేపట్టిన క్రమంలో మంగళవారం తెల్లవారు జామున సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో ఓ వ్యక్తి వద్ద 42మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్టువ ఎస్సై కొండయ్య తెలిపారు. నిరంతరం తనిఖీలు కొనసాగిస్తామని తెలిపారు. డబ్బు, మద్యం ఎవరు తెచ్చినా కేసులు తప్పవని చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కొల్లూరు ఎస్ఐగా రవీంద్రారెడ్డి

ప్రజాశక్తి - కొల్లూరు

నూతన ఎస్ఐగా రవీంద్రరెడ్డి ఉద్యోగ బాధ్యతలు మంగళవారం తీసుకున్నారు. ఈసందర్భంగా విలేకరులతో మాట్లాడారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని సమస్యలు, వాటిపై తీసుకోవల సిన జాగ్రత్తలను గురించి అడిగి తెలుసుకున్నారు.

కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న వ్యాపారులు

ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారిన డివైడర్లు

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోకి ప్రవేశించే ప్రధాన రహదారి కూడలైన మసీద్ సెంటర్ నుండి గడియార స్తంభం సెంటర్ వరకు నూతనంగా ఏర్పాటు చేసిన డివైడర్లు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయని, అధికారులు వెంటనే డివైడర్లను తొలగించి ట్రాఫిక్ నియంత్రించాలని ఆ ప్రాంత వ్యాపారులు కమిషనర్ విజయ సారధికి వినతి పత్రం అందజేశారు. ఏరియా వైదశాల, కళాశాలలు, స్కూల్, ప్రైవేట్ హాస్పిటల్స్, పట్టణంలోకి వచ్చేందుకు ప్రజలందరికీ ప్రధాన మార్గం కావడంతో వాహనాలన్నీ అదే రోడ్డులో వస్తున్నాయని అన్నారు. దీంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మసీదు సెంటర్ నుండి గడియార స్తంభం వరకు రోడ్డు వెడల్పు 27అడుగులు ఉండగా మధ్యలో డివైడర్లను ఏర్పాటు చేయటం, కాలువ ఉండటం వలన 10అడుగుల రోడ్డు మాత్రమే ఉంటుందని దీంతో బస్సు, అంబులెన్స్‌లు, ఇతర పెద్ద వాహనాలు, ఆగిన సమయంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. దీనివలన రోడ్డు ఇరువైపులా ఉన్న దుకాణాలకు వినియోగదారులు ఎవరూ రావడం లేదని, దీంతో వ్యాపారాలు చేయలేక పోతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కావున డివైడర్లను తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కమిషనర్ విజయ సారథి, డిఎస్పీ, సిఐ కార్యాలయాల్లో వినతి పత్రాలను అందజేశారు.

పారిశుద్ధ్యం నిర్వహణపై శిక్షణ

ప్రజాశక్తి - పంగులూరు

సెర్ప్ సంస్థ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యంపై మండల శిక్షణ నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ ఐటిసి బంగారు భవిష్యత్తు, సెర్ప్ ఎన్జీఒ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మండల ఆఫీసు నందు నిర్వహించడం శిక్షణలో సెర్ప్ సంస్థ కోఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడారు. ప్రతి గ్రామంలో తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలపై అవగాహన కల్పించాలని సూచించారు. చెత్త సేకరణ ద్వారా గాలి, నీరు, భూమి కలుష్యం నివారణ చేయొచ్చని అన్నారు. దీనివల్ల ప్రజల ఆరోగ్యం, ఆయుస్సు పెరుగుతుందని అన్నారు. ఎస్డబ్ల్యూపీసీ నిర్వహణ, వ్యర్థాల సేకరణ, క్లాప్ మిత్రుల జీతాలు, వినియోగ రుసుం మొదలైన విషయాల్లో గ్రామ పాశుద్య సంఘం, సర్పంచులకు అవగాహన కల్పించారు. వ్యర్థాలు గ్రామంలో సేకరించకపోవడం వల్ల డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధులు వస్తాయని, వ్యర్థాలు తగలపెట్టుట వల్ల కాలుష్యం పెరిగి మానవుల జీవనానికి ప్రమాదంగా ఉంటుందని అన్నారు. వ్యర్థాలను సేకరణ కేంద్రాల్లో తడి వ్యర్థాలను ఎరువుగా, పొడి వ్యర్థాలను రీసైక్లింగ్ యూజ్ చెయ్యవలసిన అవసరం ఉందని తెలిపారు. ఎపిడీఒ కె మృత్యుంజయబాబు మట్లాడుతూ గ్రామంలో వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేయాలని అన్నారు. ప్రతి కేంద్రాల్లో వ్యర్థాల ద్వారా ఎరువులు తయారు చేయాలని సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రంగా కాలువలు, వీధులు ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి తేళ్ల నాగమ్మ, జడ్‌పిటిసి ప్రమీల, సర్పంచ్ నాగేంద్రం పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల

రిజిస్ట్రేషన్లను వేగవంతం చేయాలి

సిబ్బందికి కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

ప్రజాశక్తి-టంగుటూరు

జగనన్న లేఅవుట్లలో లబ్ధిదారులకు మంజూరు చేసిన నివేశన స్థల పట్టాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం మండలంలోని ఎం నిడమలూరు గ్రామంలో ఎన్‌పిఐ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించేందుకు ఆయన సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిడమలూరు గ్రామంలో 159 మంది లబ్ధిదారులు ఉండగా కేవలం 53 రిజిస్ట్రేషన్లను మాత్రమే పూర్తి చేయడం ఏమిటని సిబ్బందిని ప్రశ్నించారు. గ్రామంలోని 159 మందికి గానూ 117 రిజిస్ట్రేషన్లు మాత్రమే డౌన్లోడ్ అయ్యాయని, నిత్యం సర్వర్లు మొరాయిస్తుండటంతో రిజిస్ట్రేషన్ కార్యక్రమం కొంత మందకొడిగా సాగుతోందని సిబ్బంది కలెక్టర్‌కు వివరించారు. జగనన్న లేఅవుట్లలోని లబ్ధిదారులను సచివాలయాల చుట్టూ తిప్పుకోవద్దని, నిర్దేశిత సమయానికల్లా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఒంగోలు ఆర్‌డిఓ వి.విశ్వేశ్వరరావు, టంగుటూరు ఇన్‌ఛార్జి తహశీల్దార్ జె.శ్రీనాథ్, గ్రామ రెవెన్యూ అధికారి ఎం.కొండలరావు, పంచాయతీ కార్యదర్శి సుబ్బాయమ్మ, నిడమలూరు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్

సర్పంచుల సమస్యలను పరిష్కరించకుండా

అరెస్టులు చేయటం దారుణం

ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కృష్ణమోహన్

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

సర్పంచుల సమస్యలను పరిష్కరించకుండా అరెస్టులు చేయటం దారుణమని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి టి కృష్ణమోహన్ ప్రభుత్వ చర్యను ఖండించారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం కోసం చలో అసెంబ్లీకి సర్పంచులు పిలుపునిస్తే, రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా ఎక్కడికక్కడ గృహనిర్బంధాలు చేయటం, వెలగపూడి సచివాలయం వద్ద సర్పంచులను దుర్మార్గంగా అరెస్టు చేయటం, సర్పంచులపై లాఠీచార్జి చేయటం, సర్పంచుల పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించటాన్ని కృష్ణమోహన్ తీవ్రంగా ఖండించారు. మూడు సంవత్సరాల క్రితం రాజ్యాంగబద్ధంగా పంచాయతీలకు ఎన్నికలు జరిగితే అప్పటినుంచి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచి వచ్చిన డబ్బులను కూడా పక్కదారి పట్టించి గ్రామ సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చిందన్నారు. సచివాలయ వ్యవస్థ వచ్చిన తర్వాత ప్రజల చేత ఎన్నుకున్న సర్పంచులకు కనీస గౌరవం లేకుండా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసిందన్నారు. కరెంట్ బిల్లుల పేరుతో తీసుకున్న డబ్బులను వెంటనే గ్రామపంచాయతీ ఖాతాలకు జమ చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కూడా చోద్యం చూడకుండా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పనులపై విచారణ జరిపి, గ్రామ పంచాయతీలకు నేరుగా కేంద్రం నుంచే నిధులు జమ అయ్యేవిధంగా చూడాలన్నారు, సర్పంచుల గౌరవ వేతనాన్ని పెంపుదల చేయాలని, ఉపాధి హామీ పనులు గ్రామపంచాయతీ ఆధీనంలోనే జరిగే విధంగా చూడాలని, తదితర సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయని పక్షంలో రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెబుతామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.

ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను

సమర్థవంతంగా నిర్వహించాలి

అధికారులకు కలెక్టర్ రంజిత్ బాషా ఆదేశం

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలపై మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల 11 నుంచి 20వ తేదీ వరకు జిల్లాలో జరుగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. 13 కేంద్రాలలో ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్నామన్నారు. 8,175 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. ప్రాక్టికల్స్ నిర్వహణపై పర్యవేక్షణ అధికారులను నియమించాలని ఆర్‌ఐవోను ఆదేశించారు. ప్రాక్టికల్ పరీక్షలకు విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు మార్చి ఒకటో తేదీ నుంచి ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సమగ్ర ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులకు ఆయన మార్గ నిర్దేశం చేశారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఏర్పడకుండా ఆర్ టి సి బస్సులు సకాలంలో నడపాలని ఆయన సూచించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి పి వెంకటరమణ, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ ఐ ఓ యర్రయ్య, వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డా.ఎస్.విజయమ్మ, ఆర్టీసీ ఆర్ఎం తదితరులు పాల్గొన్నారు.

చారిత్రాత్మక కట్టడాలను

పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిదీ..

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-భట్టిప్రోలు

చారిత్రాత్మక కట్టడాలను భవిష్యత్తు తరాల కోసమైనా పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా అన్నారు. భట్టిప్రోల్లో మంగళవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన భట్టిప్రోలు బౌద్ధ స్తూపాన్ని సందర్శించి.. దాని ప్రాచుర్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రపంచంలో బుద్ధుని హస్తికలు నిక్షిప్తం చేసిన ప్రాంతాల్లో భట్టిప్రోలు ఒకటి అని పురావస్తు శాఖ సిబ్బంది కలెక్టర్‌కు వివరించారు. అత్యంత ప్రాచీనత కలిగిన బౌద్ధ స్తూపం మన ప్రాంతంలో ఉండటం గర్వకారణమని, దీనిని మరింత అభివృద్ధి చేస్తే పర్యాటకుల సందడితో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ ఆకాంక్షించారు. బుద్ధుడు నడయాడిన ప్రాంతాలలో భట్టిప్రోలు కూడా ఉన్నట్లు చరిత్ర చెబుతుందని, దీనిని సంరక్షించి మరింత అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగుల సమస్యలు మరియు వైద్య సిబ్బంది, వైద్యశాలలో ఉన్న వసతులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాల సందర్శనలో భాగంగా కలెక్టర్‌ను గ్రామ సర్పంచ్ ధారా రవీకరణమయ్య, చెన్నయ్య కలిసి వైద్యశాల స్థితిగతులను వివరించారు. అనంతరం ఆయన వైద్య సిబ్బందితో కలిసి ఫోటో దిగారు. ఈయన వెంట జేసీ శ్రీధర్, రేపల్లె ఆర్‌డీవో షీలా షారోన్, మరియు రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వైద్య సిబ్బందితో కలెక్టర్ రంజిత్‌బాషా

ఎన్నికలలో టిడిపి గెలుపు అత్యవసరం

2వ డివిజన్‌లో జనం కోసం జనార్ధన్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు అత్యవసరమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు పేర్కొన్నారు. జనం కోసం జనార్దన్, బాబు షురిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం మంగళవారం ఒంగోలు నగరం 2వ డివిజన్ బిలాల్ నగర్, 3వ డివిజన్ లోని పాపా కాలనీలో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొనటానికి వచ్చిన దామచర్ల జనార్దన్‌రావుకి పలువురు మహిళలు హారతులిచ్చి, నుదుటన తిలకం దిద్దారు. కార్యక్రమం లో భాగంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు ఇంటింటికి వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. డివిజన్ లో మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమని, ఇందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస రావు, కొఠారి నాగేశ్వరరావు, కామేపల్లి శ్రీనివాసరావు, బండారు మదన్, 2వ డివిజన్ అధ్యక్షులు రాయపాటి బాబురావు, 3వ డివిజన్ అధ్యక్షులు పఠాన్ మహమ్మద్ ఖాన్, షేక్ కరీముల్లా, కొప్పిలగడ్డ లక్ష్మి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న జనార్ధన్

పంట రుణాలను

పది శాతానికి పెంచి ఇవ్వాలి

కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వ్యవసాయ రంగంలో పంట రుణాలను 10 శాతానికి పెంచి రైతులకు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. పిడిసిసి బ్యాంక్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగింది. జిల్లాస్థాయి కమిటీలో చర్చించిన అంశాలను ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. వ్యవసాయ రంగంలో పెట్టుబడులు అధికమవుతున్న తరుణంలో రైతులకు పంట రుణాలు పెంచాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ధాన్యం, వేరుశనగ, జొన్న, మొక్కజొన్న, మినుము, పొగాకు, కంది పంటలకు రుణాలు పెంచాలని ప్రతిపాదించారు. ఉద్యాన పంటల సాగు కొరకు రుణాలు పెంచాలని సూచించారు. ఆక్వా సాగులో మత్స్యకారులకు గతంలో ఇస్తున్న రుణాల పరిమితిని కొనసాగించాలని ఆయన సూచించారు. వ్యవసాయ, మత్స్య రంగాలపై జిల్లా స్థాయిలో చర్చించిన అంశాలను రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీకి నివేదిస్తామన్నారు. ఈ సమావేశంలో పిడిసిసి బ్యాంక్ సీఈవో టి కృష్ణవేణి, ఎల్ డి ఎం శివకృష్ణ, వ్యవసాయ శాఖ ఇంచార్జి జెడి నిర్మల, మత్స్య శాఖ అధికారి సురేష్, పశు సంవర్ధకశాఖ అధికారి హనుమంతరావు, ఉద్యానవన శాఖ ఏడి జెన్నమ్మ పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన్న పెన్షనర్లు

కొనసాగుతున్న పెన్షనర్ల నిరాహార దీక్షలు

ప్రజాశక్తి ఒంగోలు కలెక్టరేట్

పెండింగ్ సమస్యలు పరిష్కారం కోరుతూ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరాహార దీక్షలు మంగళవారం రెండవ రోజుకు చేరుకున్నాయి. నిరాహార దీక్షలను ఎపిఆర్‌పిఎ జిల్లా గౌరవాధ్యక్షులు ఏవి పుల్లారావు, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి పేరయ్య ప్రారంభించి మాట్లాడుతూ పెన్షనర్ల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కనీస పింఛన్ పది వేల రూపాయలుగా నిర్ణయించాలని, రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్‌దారులకు ప్రతినెల 1న పెన్షన్ మంజూరు చేయాలన్నారు. పిఆర్‌సి, డిఎ ఎరియర్స్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైల్వేలో రాయితీని వెంటనే పునరుద్దరించాలని వారు డిమాండ్ చేశారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని వారు కోరారు. పెన్షనర్ల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన మరింత ఉధృతం చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏవి పుల్లారావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.శేషయ్య, సిహెచ్.రాంబాబు, కోశాధికారి ఎన్‌వి.శ్రీనివాసరావు, అసోసియేషన్ సభ్యులు కోటేశ్వరరావు, కె దేవదానం, ఎం శ్రీనివాసరావు, ఐవి ఆంజనేయులు పాల్గొన్నారు.